# ఉద్యమ కెరటం

www.udyamakeratam.com

నిజం.. రక్షతి రక్షితః

తెలుగు దినపత్రిక

UDYAMA KERATAM TELUGU DAILY



www.udyamakeratam.com

ఉద్యమ కెరటం

రిపోర్టర్లు కావలెను

ఉద్యమ కెరటం దిన పత్రిక లో పని చేయుటకు
జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ, మండల రిపోర్టర్లు కావలెను.

మీ ప్రాంతాలకు సంబంధించిన రాజకీయాలు, సామాజిక, ఇతర అంశాల పై
లోతైన విశ్లేషణలు, రాయగల సామర్థ్యం కలిగి ఉండాలి.
ఆసక్తి గలవారు ఈ క్రింది నెంబర్, ఈ-మెయిల్‌కు తమ బయోడేటాను పంపగలరు.

సెల్: 9030717172

E-mail: udyamakeratamtelugudaily@gmail.com




17.4.2025 గురువారం Thursday | సంపుటి (Volume): 1 సంచిక (Issue) : 326 | పేజీలు : 9 Pages : 9 | వెల: 5 RNI: TELTEL12329 | Published from : Asifabad, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahbubnagar, Medak, Nizambad, Rangareddy


## గ్రూప్-1 నియామకాలకు బ్రేక్

- పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించిన హైకోర్టు

02



## జపాన్‌తో కీలక ఒప్పందం



### తెలంగాణలో పెట్టుబడికి వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ ఆసక్తి

- ఫ్యూచర్ సిటీలో వేయికోట్ల పెట్టుబడికి అంగీకారం
- సీఎం రేవంత్‌తో కంపెనీ ప్రతినిధుల భేటీ

రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత తెలిపింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది.

**హైదరాబాద్, ఏప్రిల్ 17 :** దశల వారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్‌పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ

మిగతా 2 లో



## అభివృద్ధికి ఊతమివ్వండి

మెట్రో విస్తరణకు 11,693 కోట్ల రుణమివ్వండి

జైకా ప్రతినిధులతో సీఎం రేవంత్ భేటీ

## రెండోరోజూ వక్ఫ్ చట్టంపై విచారణ

- చట్టసవరణకు ముందు అనేక చర్చలు
- పూర్తి వివరాలు అందించేందుకు వారం సమయం కోరిన ప్రభుత్వం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 :** పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ.. దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. అందులోభాగంగా సుప్రీంకోర్టులో వాదనలు ప్రారంభమైనాయి. అయితే వక్ఫ్ చట్టంలోని కొన్ని అంశాలపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇస్తామని బుధవారం సిజెఐ ధర్మాసనం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం ప్రభుత్వం తరపున ఎస్ జి తుషార్ మెహతా వాదిస్తున్నారు. ఆ క్రమంలో కొన్ని సెక్షన్లను మాత్రమే చదివి నిర్ణయం తీసుకోవద్దని ఆయన ధర్మాసనాన్ని కోరారు.

మిగతా 2 లో

## వక్ఫ్ చట్టంలో తప్పులుంటే చెప్పండి

- వెంటనే రాజీనామా చేస్తానన్న జగదాంబికా పాల్

02






## రాజ్యాంగాధిపతినే నిర్దేశిస్తారా?

- రాష్ట్రపతిని సుప్రీం ఎలా ఆదేశిస్తుంది
- గవర్నర్ల తీర్పుపై ఉపరాష్ట్రపతి ఆగ్రహం

02



02

## పిల్లలను నరికి తల్లి ఆత్మహత్య

### జీడిమెట్లలో విషాద ఘటన

కుటుంబ కలహాలతో మానసికంగా చితికిపోయిన ఓ తల్లి, తన ఇద్దరు చిన్నారులను వేట కొడవలితో నరికి, అనంతరం బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది.

## ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ధర్నా

- సోనియా, రాహుల్‌పై చార్జీషీటుపై ఆగ్రహం
- రాహుల్‌ఇమేజ్‌ను తట్టుకోలేకే కుట్రలు
- మోడీ తీరుపై టీపీసీసీ చీఫ్ ఫైర్
- కేసులతో కాంగ్రెస్‌నేతలను ఇరికించ యత్రం: మీనాక్షి నటరాజన్
- కక్ష సాధింపు చర్యలు: పొన్నం

**హైదరాబాద్, ఏప్రిల్ 17 :** నేషనల్ హెరాల్డ్ కేసులో ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు హైదరాబాద్‌లో ధర్నా చేపట్టారు. ఏఐసీసీ పిలుపు మేరకు బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఈడీ వైఖరికి

మిగతా 2 లో





## ఈ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన ఖర్మ మాకు లేదు

03

- ప్రజలే కూల్చడానికి సిద్ధంగా ఉన్నారు
- సుప్రీం తీర్పుతో సర్కార్ కళ్లు తెరవాలి
- మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నేత కేటీఆర్

## భూభారతితో ప్రతి రైతుకు భద్రత

- గతంలో ధరణిలో అనేక మోసాలు
- లోపాలు సరిదిద్ది పారదర్శక చట్టం తెచ్చాం
- భూభారతి సదస్సులో మంత్రి పొంగులేటి

02

ధరణి చట్టం ద్వారా రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు భవిష్యత్తులో రాకుండా భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రైతులకు భద్రత కల్పిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భూములున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ధరణిలో తమ భూమి నమోదు కాలేదని భారాస నేతలే చెబుతున్నారని అన్నారు.



ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY



# జపాన్‌తో కీలక ఒప్పందం

మొదటి పేజీ తరువాయి

ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పెట్టు-బడును ఆకర్షించే అంచనాలున్నాయి. మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్ , డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టు-బడులను ఆకర్షించడంతో పాటు- నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీకి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీ-లో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడుతుందని అన్నారు. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరఫున తగినంత మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ- అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టు-బడులకు ముందుకురావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు. తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్ , మొబిలిటీ రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది.




### సోనీ సంస్థను సందర్శించిన రేవంత్ బృందం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్‌లో సోనీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోని కంపెనీకి చెందిన యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్ బృందాన్ని కలుసుకుంది. తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం అధికారిక పర్యటనలో భాగంగా సోనీ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించింది. సోనీ కార్పొరేషన్ తయారు చేస్తున్న కొత్త ఉత్పత్తులు, చేపడుతున్న కొత్త కార్యక్రమాలను ఆ కంపెనీ ప్రతినిధులు ప్రదర్శించారు. ఉత్పత్తులతో పాటు- వారి పని తీరును ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సోనీ కంపెనీ యానిమేషన్ అనుబంధ సంస్థ క్రంచైరోల్‌పై వివరణాత్మక చర్చలు జరిపింది. యానిమేషన్, వీఎఫ్‌ఐ మరియు గేమింగ్ రంగాలలో హైదరాబాద్‌లో ఉన్న అవకాశాలు, అనుకూలతలను తెలంగాణ బృందం కంపెనీ ప్రతినిధులకు వివరించింది. ఎండ్‌టు ఎండ్ ప్రొడక్షన్ సామర్థ్యాన్ని కలిగి ఉండే అత్యాధునిక ఫిల్మ్ సిటీ- ఏర్పాటు- చేయాలనే ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తన భవిష్యత్తు విజన్ ను వారితో పంచుకున్నారు.

# గ్రూప్-1 నియామకాలకు బ్రేక్

**హైదరాబాద్, ఏప్రిల్ 17 :** తెలంగాణ ఏర్పాటు అనంతరం తొలిసారి జరిగిన గ్రూప్-1 నియామక పక్రియకు బ్రేక్ పడింది. గ్రూప్-1 నియామక పక్రియను ఆపాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టులో విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపిక అయిన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని ఆదేశించింది. అయితే.. అభ్యర్థుల సర్టిఫికేట్ల వెరికేషన్ మాత్రం కొనసాగించవచ్చని హైకోర్టు తెలిపింది. కాగా, గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు- తెలంగాణ హైకోర్టులో దాదాపు 20 పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. కేసు విచారణ పూర్తి అయ్యే వరకు ఎంపి-కై-న అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వొద్దని టీ-జీపీఎస్సీని ఆదేశించింది. దీంతో గ్రూప్ 1కు ఎంపికైన అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. ఇదిలావుంటే గ్రూప్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశికం రెడ్డి ఆరోపించారు. దీనిపై సిబిఐ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఒకే సెంటర్‌లో పరీక్షలు రాసిన వారంతా పాస్ కావడం, సెలెక్ట్ కావడంపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు.

# పిల్లలను నరికి తల్లి ఆత్మహత్య

**హైదరాబాద్, ఏప్రిల్ 17:** జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గాజుల రామారం ప్రాంతంలో ఓ హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. కుటుంబ కలహాలతో మానసికంగా చితికిపోయిన ఓ తల్లి, తన ఇద్దరు చిన్నారులను వేట కొడవలితో నరికి, అనంతరం బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ దారుణ ఘటన మృతిచెందిన తల్లి తేజస్విని రెడ్డిగా, ఆమె కుమారులు హర్షిత్ రెడ్డి (7), ఆశిష్ రెడ్డి (5) గా పోలీసులు వెల్లడించారు. తేజస్విని తన చిన్న కొడుకు ఆశిష్‌కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు, పోలీసులు రామ్రాజ్ అసుపత్రికి తరలించారు. అయితే మార్గ మధ్యలోనే ఆశిష్ మృతి చెందాడు. అయితే.. హర్షిత్ రెడ్డి ఘటన స్థలంలోనే మృతి చెందాడు. తేజస్విని రెడ్డి, ఈ ఘటనకు ముందు ఆరుపేజీల సూసైడ్ నోట్ రాసి ఉంచింది. సూసైడ్ నోట్ లో ఆమె తన మనోవేదనను, కుటుంబపరమైన ఒత్తిడులను వివరించినట్టు- సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనాస్థలానికి బాలనగర్ డీసీపీ, జీడిమెట్ల సీఐలు చేరుకుని క్లూస్ టీమ్ తో పరిశీలనలు చేపట్టారు. ఈ సంఘటన గాజులరామారంలో తీవ్ర విషాదాన్ని నెలకొల్పింది.

# భూభారతితో ప్రతి రైతుకు భద్రత



**నారాయణపేట, ఏప్రిల్ 17:** ధరణి చట్టం ద్వారా రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు భవిష్యత్తులో రాకుండా భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రైతులకు భద్రత కల్పిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భూములున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని పొంగులేటి అన్నారు. ధరణిలో తమ భూమి నమోదు కాలేదని భారాస నేతలే చెబుతున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం ఖాజీపూర్‌లో 'భూభారతి'పై ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. ధరణి లోపాలను సరిదిద్దాలని మాజీ మంత్రులు కోరుతున్నారు. వివరాలు తప్పుగా నమోదయ్యాయని చెబుతున్నారు. భూభారతి బిల్లు అసెంబ్లీలో పెడితే మాత్రం అడ్డుకునే ప్రయత్నం చేశారు. పేదలకు అండగా ఉండేందుకు ఈ చట్టం తీసుకువచ్చాం. భూ భారతి చట్టం దేశంలోనే రోల్‌మోడల్ కాబోతోంది. ధరణి అమలులో ఉన్నప్పుడు అధికారుల వద్దకే ప్రజలు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు అధికారులే ప్రజల వద్దకు వస్తున్నారు. ఒక్క రూపాయి లేకుండా దరఖాస్తు చేసే అవకాశం వచ్చింది. పేదలకు చెందిన వేల ఎకరాలను గత ప్రభుత్వం కొల్లగొట్టింది. గతంలో కొల్లగొట్టిన భూములపై ఆడిట్ చేసి పేదలకు పంచుతాం. అసైన్డ్ భూముల్లో సాగు చేసుకుంటున్న అర్హులైన పేదలకు ఇస్తాం. కోర్టులో లేని భూముల సమస్యలను భూభారతి ద్వారా పరిష్కరిస్తాం. గతంలో పాసు పుస్తకం ప్రకారం కాకుండా భూమి ఎక్కువో.. తక్కువో ఉండేదని పొంగులేటి అన్నారు. అయితే నాటి ధరణికి, నేటి భూభారతికి పోలికే లేదన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. పథకాల అమలును ప్రతిపక్షాలు ఓర్వడం లేదన్నారు. ధరణిలో సమస్యలున్నాయి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే చెప్పారన్నారు. ధరణిని అడ్డం పెట్టు-కుని బీఆర్ఎస్ లక్షలాది ఎకరాలు కొల్లగొట్టిందని ఆరోపించారు. భూ భారతితో సమస్యలు తీరుస్తామన్నారు పొంగులేటి శ్రీనివాస్. ఒక్క పైసా చెల్లించకుండానే భూ సమస్యలు పరిష్కరిస్తున్నామని చెప్పారు. అధికారులే ప్రజల దగ్గరకు వెళ్లి భూ సమస్యలు పరిష్కరిస్తారని చెప్పారు. పేదల కష్టాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతుల భూ సమస్యలను తెలుసుకోవడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలో నాలుగు మండలాలు పైలట్ ఎంపిక చేసాం. మద్దూరు నేలకొండపల్లి ములుగు కామారెడ్డి జిల్లా కలెక్టర్లు అన్నీ మండల పర్యటించి భూభారతిపై అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారు. మే 1 నుంచి ప్రతి జిల్లాలో ఒక మండలాన్ని రాష్ట్రవ్యాప్తంగా మిగతా 28 జిల్లాలో పైలట్ మండలాలుగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారు. జూన్ 2న నాలుగు పైలెట్ మండలాల్లో భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు. మోడల్ మండలాల మాదిరిగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లోకి రెవెన్యూ అధికారులు సందర్శిస్తారని అన్నారు. స్థానిక నాయకులు, అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ టీచర్ల గాంధీభవన్ ముట్టడి

**హైదరాబాద్, ఏప్రిల్ 17:** తెలంగాణ రాష్ట్రంలో వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లు తమ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తూ గాంధీభవన్‌ను ముట్టడించారు. మొత్తం 12 విశ్వవిద్యాలయాల్లో సుమారు 1,400 మంది కాంట్రాక్ట్ టీచర్లు పనిచేస్తున్నారు. వీరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీ-చర్స్ జేఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ సామర్ల విజయేందర్ రెడ్డి నాయకత్వంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తమను రెగ్యులర్ చేస్తామని చెప్పిన మాటలను మరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది గడుస్తున్నా, ఈ విషయంపై ఏ ఆలోచన కనిపించడం లేదని విమర్శించారు. విశ్వవిద్యాలయాలు కూడా తమ సమస్యలను పట్టించుకోవడం లేదని, అందుకే చివరికి రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఇప్పటి-కై-నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, తమ హామీలను నిలబెట్టు-కుని యూనివర్సిటీ కాంట్రాక్ట్ లెక్చరర్లను రెగ్యులర్ చేయాలని వారు కోరారు. లేకపోతే, తమ ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## రాజ్యాంగాధిపతినే నిర్దేశిస్తారా?

### రాష్ట్రపతిని సుప్రీం ఎలా ఆదేశిస్తుంది

### గవర్నర్ల తీర్పుపై ఉపరాష్ట్రపతి ఆగ్రహం



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 17 :** గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడానికి గడువును నిర్ణయించిన సుప్రీంకోర్టు ఇటీవలి తీర్పును ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ విమర్శించారు. అలాంటి ఆదేశం దేశ అత్యున్నత కార్యాలయం రాజ్యాంగ పాత్రను దెబ్బతీస్తుందని అన్నారు. న్యాయస్థానాలు రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. రాజ్యాంగం ఆర్టికల్ 145(3) కింద చట్టాన్ని అర్థం చేసుకునే అధికారాన్ని న్యాయవ్యవస్థకు ఇస్తుందని, కానీ కోర్టులు రాష్ట్రపతికి ఆదేశాలు జారీ చేయడానికి అధికారం ఇవ్వలేదని ఆయన అన్నారు. రాజ్యాంగం ప్రకారం మీకు ఉన్న ఏకైక హక్కు ఆర్టికల్ 145(3) కింద రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడం. అక్కడ ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది న్యాయమూర్తులు ఉండాలని ఉపాధ్యక్షుడు అన్నారు. కాగా.. రాష్ట్ర గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట -టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. ఈ అంశంపై తాజాగా ఉప రాష్ట్రపతి వ్యాఖ్యానించారు.

## అభివృద్ధికి ఊతమివ్వండి

### మెట్రో విస్తరణకు రూ.11,693 కోట్లు రుణమివ్వండి

### జైకా ప్రతినిధులతో సిఎం రేవంత్ భేటీ



**హైదరాబాద్, ఏప్రిల్ 17 :** రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు నిధులను సమీకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం జైకాతో చర్చలు జరిపింది. జపాన్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ జైకా ఉన్నత యాజమాన్యంతో సమావేశమైంది. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ షోహెయ్ హరా, ఆ సంస్థ సీనియర్ మేనేజర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెట్రో రైలు రెండో దశ, మూసీ పునరుజ్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు నుంచి అవుటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానించే రేడియల్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించాలని జైకాను కోరింది. పెట్టుబడిదారులను ఆకర్షించేలా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సానుకూల విధానాలు, ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా హైదరాబాద్ను అత్యంత ఆకర్షణీయమైన నగరంగా అభివృద్ధి చేసేందుకు చేపట్టిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రి ఈ సమావేశంలో వివరించారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రూ. 24,269 కోట్ల అంచనాలతో చేపట్టనున్న మెట్రో రైలు రెండో దశ ప్రతిపాదనలు ఇప్పటికే కేంద్రం తుది పరిశీలనలో ఉన్నాయని జైకా బృందానికి వివరించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమయ్యే వ్యయంలో 48శాతం.. అంటే రూ.11,693 కోట్లు-. రుణం అందించి మద్దతు ఇవ్వాలని కోరారు. భారత ప్రభుత్వ విదేశీ రుణ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం ఖచ్చితంగా పాటిస్తుందని చెప్పారు. మెట్రోతో పాటు మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు, కొత్త రేడియల్ రోడ్లకు నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నగరాన్ని న్యూయార్క్, టోక్యో లాంటి ప్రపంచ నగరాలతో సమానంగా అభివృద్ధి చేయాలనే తన ఆలోచనలను ముఖ్యమంత్రి వారితో పంచుకున్నారు. జైకాకు, తెలంగాణతో ఏళ్లకేళ్లుగా సంబంధాలున్నాయని జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ షోహెయ్ హరా అన్నారు. మెట్రో రైలు విస్తరణతో పాటు, అర్హతలున్న ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు జైకా నుంచి ఆర్థిక సాయం పొందేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, తెలంగాణకు చెందిన ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## రెండోరోజూ వక్ఫ్ చట్టంపై విచారణ

మొదటి పేజీ తరువాయి




ఈ విషయంలో అనేక సవరణలు,కమిటీల ఏర్పాట్లు, లక్షల సంఖ్యలో అభ్యర్థనలు ఉన్నాయని గుర్తు చేశారు. గ్రామాలకు గ్రామాలను వక్ఫ్ ఆస్తులుగానూ, వ్యక్తిగత ఆస్తులను తీసుకున్నారని వివరించారు. ఇది ప్రజలపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ స్టే ఇవ్వడం కఠినమైన నిర్ణయం అని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దయచేసి తనకు ఒక వారం సమయం ఇవ్వాలని ధర్మాసనాన్ని కోరారు. అలాగే తన వాదనలతో పాటు డాక్యుమెంట్లను సమర్పించడానికి సైతం అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. ఆ వెంటనే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ స్పందిస్తూ.. మేము పరిస్థితి మారిపోవాలని కోరుకోవడం లేదన్నారు. ఐదేళ్ల వరకు ప్రొవిజెన్స్ ఉన్నాయని తమకు తెలుసునని స్పష్టం చేశారు... వాటిని తాము స్టే చేయడం లేదని స్పష్టం చేశారు. చీఫ్ జస్టిస్ వ్యాఖ్యలపై ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. దయ చేసి తమ వాదనను వినాలని కోరారు. ఒక వారం రోజుల్లో ఎలాంటి మార్పు ఉండదని పేర్కొన్నారు. అలాగే తాము ఎలాంటి నియామకాలు చేయమని ధర్మాసనానికి విన్నవించారు. ఇంతలో చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకొని.. తదుపరి విచారణ వరకు ఎలాంటి మార్పులు వద్దన్నారు. దీంతో ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. ఏ రాష్ట్రం అయినా.. నియామకాలు చేస్తే.. అవి చట్టబద్ధమైనవిగా పరిగణించకూడదన్నారు. తాను ఈ ప్రకటన చేస్తున్నట్లు- ఆయన స్పష్టం చేశారు. దీంతో కౌంటర్ దాఖలు చేయడానికి సుప్రీంకోర్టు ధర్మాసనం వారం రోజులు సమయం ఇచ్చింది. అలానే తదుపరి విచారణ తేదీ వరకు ఎలాంటి నియామకాలు జరగకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇక తదుపరి విచారణ తేదీ వరకు.. యూజర్ వై వక్ఫ్ గా పేర్కొన్న వాటితో పాటు నోటిఫికేన్ ద్వారా రిజిస్టర్ చేయబడినవి.. డీ నోటిపై చేయకూడదంటూ సుప్రీం కోర్టు ఆదేశించింది. మరోవైపు.. అంత వరకు వక్ఫ్ ఆస్తుల్లో ఎటు-వంటి మార్పులు చేయవద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వర్క్ బోర్డులో ఎటు-వంటి నూతన నియామకాలు చేయొద్దని సూచించింది. ఇక వక్ఫ్ సవరణ చట్టంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. పిటిషనర్లు లేవనెత్తిన అంశాలపై వారం రోజుల్లో వివరణాత్మక సమాధానం ఇవ్వాలని కేంద్రానికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## వక్ఫ్ చట్టంలో తప్పులుంటే చెప్పండి

### వెంటనే రాజీనామా చేస్తానన్న జగదాంబికా పాల్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** వక్ఫ్ (సవర) చట్టం-2025 రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన 72 పిటిషన్లపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా వక్ఫ్‌పై సమాధానం ఇచ్చేందుకు కేంద్రం వారం గడువు కోరగా.. న్యాయస్థానం అందుకు అంగీకరించింది. కాగా.. సవరణలోని వివిధ అంశాలకు సంబంధించి పిటిషన్లలో అనేక ప్రశ్నలు లేవనెత్తారు. ఈ అంశపై తాజాగా వక్ఫ్ చట్టంపై ప్రశ్నలు లేవ-నెత్తే వారి కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ జాయింట్ కమిటీ ఛైర్మన్ జగదాంబికా పాల్ స్పందించారు. ఈ చట్టంలో ఒక్క తప్పు తేలితే, తాను తన ఎంపీ పదవికి రాజీనామా చేస్తానని ఆయన స్పష్టం చేశారు. జాతీయ మీడియా సంస్థతో జగదాంబికా పాల్ తన భావాలను పంచుకున్నారు. రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఇలా చేస్తున్నాయి. ముస్లింలను సంతృప్తిపరిచే రాజకీయాలు సరికాదు. నేను ఎలాంటి రాజకీయాలతో ప్రేరణ పొందలేదు. పూర్తి నిష్పాక్షికతతో పనిచేస్తున్నాను. వక్ఫ్ సవరణ బిల్లుకు ముందు బీజేపీ 38 సమావేశాలు నిర్వహించింది, అన్ని ప్రశ్నలు నిరాధారమైనవి. కొన్ని రాజకీయ పార్టీలు తమ స్వార్థం కోసం ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్లలో కొత్త బిల్లు ప్రకారం.. వక్ఫ్ బోర్డులో హిందువులను ఎలా చేరుస్తారనే ప్రశ్న బలంగా వినిపిస్తోంది. దీనికి సంబంధించిన ప్రశ్నలను కోర్టు లేవనెత్తింది. ముస్లింలను హిందూ సంస్థలలోకి అనుమతిస్తారా? అని ప్రశ్నించింది. ఈ అంశంపై స్పందించిన జగదంబికా పాల్.. సుప్రీంకోర్టు నిర్ణయం ప్రకారం వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరుల ఉనికిని ఇప్పటికే నిర్ణయించామని చెప్పారు. వక్ఫ్ బోర్డు ఒక చట్టపరమైన సంస్థ.. మతపరమైన సంస్థ కాదని పాల్ స్పష్టం చేశారు.

ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
శుక్రవారం
18 ఏప్రిల్ 2025


# ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ ధర్నా

మొదటి పేజీ తరువాయి

వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశ వ్యాప్తంగా బీజేపీ ఫాసిస్టు పాలన చేస్తోందని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా ఆరోపించారు. రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఇమేజ్ ఓర్వలేక మోదీ సర్కార్ అక్రమ కేసుల కుట్రలకు తెరలేపిందని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు నిజాలు తెలియాలని ధర్నా చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్‌లోని ఈడీ ఆఫీసు ఎదుట కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా చేశామని అన్నారు. ఈ ధర్నాలో మహేష్ కుమార్ గౌడ్ పాల్గొని మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పేపర్ అయిన నేషనల్ హెరాల్డ్ పేపరుకి రూ.90 కోట్లు రుణం ఇస్తే మనీలాండరింగ్ జరిగినట్లు ఎలా అవుతుందని ప్రశ్నించారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. మనీలాండరింగ్ కేసు కక్ష్య సాధింపు చర్యలేనని చెప్పారు. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరగలేదని స్పష్టం చేశారు. మోదీ హవా తగ్గుతున్న క్రమంలో రాహుల్ గాంధీ ఇమేజ్‌ను బద్నాం చేసేందుకు అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు. గాంధీ కుటు-ంబం ఏనాడూ కేసులకు భయపడింది లేదని అన్నారు. స్వాతంత్య్ర ఉద్యమంలో పాల్గొన్నవారు బీజేపీ పార్టీలో ఒక్కరూ లేరని చెప్పారు. మోదీకి కనువిప్పు కలిగేలా దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా చేస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ ఒక ఫైటర్ అని అభివర్ణించారు. దేశ ప్రజా గొంతుక రాహుల్ గాంధీ అని కొనియాడారు. రాహుల్ సంకల్పం ముందు ఈ కుట్రలు, అక్రమ కేసులు బలాదూర్ అని చెప్పారు. కుల గణనతో రాహుల్ గాంధీ మోదీకి రాజకీయ మరణ శాసనం రాశారని ఆరోపించారు. బీహార్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే రాహుల్ గాంధీ , సోనియా గాంధీపై అక్రమ కేసులు



పెట్టారని ఆరోపించారు. ఎన్నికలు రాగానే ప్రతి పక్షాలపై ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను వాడడం మోదీ - అమిత్ షాకి అలవాటుగా మారిందని విమర్శలు చేశారు. గుజరాత్‌లో ఏఐసీసీ సమావేశాలతో బీజేపీ నేతల్లో వణుకు మొదలైందని అన్నారు. దేశం కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు అసమనమైనవని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే సంగారెడ్డి పోస్టాఫీస్ వద్ద టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తదితరులు ధర్నా చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఈడీ ఛార్జ్ షీటులో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ ధర్నాలో సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. రాహుల్ గాంధీది క్షమించే గుణం.. మోదీ, అమిత్ షాలది కుట్ర గుణమని ఆరోపించారు. బీజేపీని అధికారంలోకి తెచ్చిన అద్వానీని ప్రధాన మంత్రిని ఎందుకు చేయలేదని అదే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ... మన్మోహన్ సింగ్‌ను ప్రధాన మంత్రిని చేశారని గుర్తుచేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు మోదీ, అమిత్ షాలకు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందని విమర్శించారు. స్వాతంత్య్ర సమరాన్ని ఉధృతం చేసేందుకు, ప్రజలను ఉద్యమానికి సమాయత్తం చేసేందుకు పుట్టిన పేపరే నేషనల్ హెరాల్డ్ అని జగ్గారెడ్డి గుర్తుచేశారు. నేషనల్ హెరాల్డ్ పెట్టినప్పుడు మోదీ, అమిత్ షాలు పుట్టనేలేదన్నారు. స్వాతంత్య్ర ఉద్యమంలో బీజేపీ నేతల పాత్ర లేదని జగ్గారెడ్డి పేర్కొన్నారు



## ఈ ప్రభుత్వాన్ని కూల్చాల్సిన ఖర్మ మాకు లేదు

- ప్రజలే కూల్చడానికి సిద్ధంగా ఉన్నారు
- సుప్రీం తీర్పుతో సర్కార్ కళ్లు తెరవాలి
- మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నేత కేటీఆర్

**హైదరాబాద్, ఏప్రిల్ 17 :** తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ను కూల్చే ఆలోచన తమకు లేదని..అవసరమైతే ప్రజలే కూలుస్తారని,మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలే ఆగ్రహంగా ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పింది నిజమేనన్నారు. కాంగ్రెస్ సర్కార్ ను కూలగొట్టేందుకు ప్రజలే చందాలు కూడా ఇస్తామంటున్నారని చెప్పారు. కానీ ఐదేళ్లు రేవంతే సీఎంగా ఉండాలని తాను కోరుకుంటున్నానని చెప్పారు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన కర్మ కానీ అవసరం కానీ తమకు లేదన్నారు. సీఎంకు దమ్ముంటే సెక్యూరిటీ- లేకుండా గ్రామాల్లోకి రావాలి..అపుడే జనం ఏమనుకుంటున్నారో తెలుస్తదన్నారు. కొందరు పోలీసులు రేవంత్ రెడ్డి సైన్యంలా పనిచేస్తున్నారని అన్నారు. ఇష్టానుసారం కేసులు పెట్టిన వారిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా పనిచేస్తే పోలీసులు ఊచలు లెక్కించాల్సి వస్తదని హెచ్చరించారు. . వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు,బిల్డర్లు తెలంగాణలోని సర్కార్ పట్ల అసంతృప్తిగా ఉన్నారని.. ప్రభుత్వాన్ని కూల్చాలంటూ తమకు సలహాలు ఇస్తున్నారని కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే..దీనిపై కాంగ్రెస్ నేతలు గట్టిగానే కౌంటర్ ఇవ్వడంతో మళ్లీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట మార్చి తమకు ప్రభుత్వాన్ని కూల్చాలనే ఆలోచన లేదని అన్నారు. ఈ క్రమంలో గురువారం తెలంగాణ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ.. 'అధికార మదంతో విర్రవీగితే ప్రజాస్వామ్యంలో వారికి తావు లేదని అన్నారు. నిన్న సుప్రీంకోర్టులో వాదోపవాదాలు విన్న సగటు పౌరుడికి న్యాయస్థానాల పట్ల మరింత గౌరవం పెరిగింది' అంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు అధికారులను జైలుకు పంపినా తప్పు కాదు' అన్న వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ, ఇది ప్రభుత్వానికి పెద్ద నింద అని పేర్కొన్నారు. అలాగే ఆత్మాభిమానమున్న ఏ సీఎం అయినా ఇలాంటి పరిణామాల అనంతరం రాజీనామా చేస్తారు. కానీ, రేవంత్ రెడ్డికి ఆత్మాభిమానమే లేదు అంటూ విమర్శించారు. ఈ వివాదంలో పర్యావరణ ప్రేమికుల విజయం సాధించారని కేటీ-ఆర్ అన్నారు. ఈ భూముల యాజమాన్యంపై స్పష్టత వచ్చే వరకూ కట్టడాలు నిర్మించకూడదు, లీజుకు ఇవ్వకూడదు అని సెంట్రల్ కమిటీ- చెప్పింది. ఇది మేము గత వారం చెప్పిన మాటలే అని పేర్కొన్నారు. ఇది ఉద్దేశ్యపూర్వక విధ్వంసమని, స్వతంత్ర విచారణ సంస్థల ద్వారా దీనిపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. 'సీబీఐ, సీబీసీ లేదా సుప్రీంకోర్టు జడ్జీలతో విచారణ చేయించాలి. లేకుంటే మోడీ కూడా దీనిలో భాగం అనే అనుమానం ప్రజల్లో ఉత్పత్తి అవుతుంది అని హెచ్చరించారు. రోహిత్ వేముల ఘటన సమయంలో రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చారని గుర్తు చేసిన కేటీ-ఆర్, ఇప్పుడు మాత్రం రాహుల్ గాంధీ మౌనంగా ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. 'ఎప్పుడు పిలిచినా వస్తానన్నవాడు ఇప్పుడు మొహం చాటేస్తున్నాడు అని విమర్శించారు. గత ఏప్రిల్‌లో ప్రధాని మోడీ తెలంగాణలో ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. ఏడాది తర్వాత అదే మోడీ పర్యావరణం పాడవుతోంది అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించాలి. సెంట్రల్ కమిటీ చెరువుల గురించి స్పష్టంగా మాట్లాడింది. చెరువుల్ని తాకట్టు- పెడతారా అని ప్రశ్నించింది. బీజేపీకి చెందిన ఆఇ÷ఎ కూడా దీనిపై ఉద్యమం చేసిందని అన్నారు. సుప్రీంకోర్టు ఇప్పటికే హెచ్చరికలు చేసింది. అయినప్పటికీ అత్యుత్సాహం చూపే అధికారులపై చర్యలు తీసుకోవాలని చూస్తున్నాం. అవసరమైతే మళ్లీ సుప్రీంకోర్టు వెళతాం అని ఆయన తెలిపారు. ఫార్ములా - ఈ కేసులో నేనే విధానపరమైన నిర్ణయం తీసుకున్నాను. అధికారులపై తప్పు తీయలేదని స్పష్టం చేశారు.

## గాంధీలది త్యాగాల కుటుంబం

**వారిపై ఛార్జిషీట్ దుర్మార్గం.. మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్**



**హైదరాబాద్, ఏప్రిల్ 17:** దేశాభివృద్ధి కోసమే త్యాగం చేసిన గాంధీ కుటుంబం నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతిలో కక్ష సాధింపులకు గురవుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. దేశం కోసం ప్రాణాలర్పించి, దేశంలో ప్రజాస్వామికంగా పరిపాలన కొనసాగించిన కాంగ్రెస్ నాయకత్వం అవినీతికి పాల్పడదలుచుకుంటే వారి చేతిలో ఉన్న అధికారంతో గాంధీ కుటుంబం ఎక్కడో ఉండేదని అన్నారు. హైదరాబాద్ ఇడి కార్యాలయంముందు ధర్నాలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. రాజకీయంగా కాంగ్రెస్‌ను ఎదుర్కోలేక ఇలాంటి చర్యలకు నరేంద్రమోదీ పాల్పడుతున్నారని విమర్శించారు. తమ పార్టీ అగ్రనేతలు అడిగిన ప్రశ్నలకు మోదీ జవాబు చెప్పలేక కాంగ్రెస్ నాయకత్వాన్ని బలహీనపరచాలనే కుట్రతో ఇలాంటి వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. సీబీఐ, ఈడీల మీద ఆధారపడే మోదీ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఆరోపించారు. మిత్రపక్షాలకు సంబంధించిన నేతలు ఎంత అవినీతి చేసిన మాట్లాడకుండా, రాజకీయంగా ప్రత్యర్థులను కక్ష సాధింపు చేసే ధోరణి మంచిది కాదని హితవు పలికారు. దేశం మొత్తం గాంధీ కుటుంబానికి అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక చార్జిషీట్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీని చేర్చడంపై కాంగ్రెస్ నేత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోందంటూ కాంగ్రెస్ నేతలు ఆందోళనలు చేస్తున్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆందోళనకు పిలుపునిచ్చింది.

## ఆ భూములను కాపాడాం

**బిఆర్ఎస్ హయాంలో అడ్డగోలుగా భూముల అమ్మకాలు**

**పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణ**



**హైదరాబాద్, ఏప్రిల్ 17 :** కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని ప్రైవేటుపరం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ అన్నారు. ప్రైవేటు వ్యక్తిపరం అవుతున్న భూములను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుకుందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలా అప్పనంగా భూములను అమ్మడం జరగలేదని అన్నారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏఐ ఫేక్ వీడియోలు చూసి ప్రధాని మోదీ కూడా పొరపాటు-పడ్డారన్నారు. ఫేక్ వీడియోలు అని తెలిశాక.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎక్స్‌లో పెట్టిన వీడియోలు తొలగించినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చాక కూడా భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. గత భారాస ప్రభుత్వం హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాల భూములను విక్రయించింది. కేటీ-ఆర్ తన అనుయాయులకు వేల ఎకరాలను అప్పనంగా కట్టబెట్టారు. ఎకరం రూ.100 కోట్లు- పలికే భూములను రూ.30 లక్షలకే విక్రయించారు. భారాస ప్రభుత్వానికి హైకోర్టు ఎన్నోసార్లు మొట్టికాయలు వేసిందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు.

## భారీ లాభాల్లో స్టాక్‌మార్కెట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** భారత స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం భారీ లాభాలతో ముగిశాయి. ఈ ఉదయం నుంచీ ఏకబిగిన పెరుగుతూ పోయాయి. ఉదయం సెన్సెక్స్, నిఫ్టీ, సూచీలు స్వల్ప నష్టాల్లో ఉన్నా.. తర్వాత నుంచి భారీగా పరుగులు పెట్టాయి. ఒక దశలో నిఫ్టీ 23,861 పాయింట్ల దగ్గర గరిష్టాన్ని తాకింది. సెన్సెక్స్ 78, 566 పాయింట్ల గరిష్టానికి వెళ్లింది. మార్కెట్లు- ముగిసే సమయానికి సెన్సెక్స్ 1508.91 పాయింట్లు- (1.96 శాతం) లాభంతో.. 78,553.20 వద్ద, నిఫ్టీ 414.45 పాయిం(1.77శాతం) లాభంతో.. 23,851.65 పాయింట్ల వద్ద నిలిచాయి. బ్యాంక్ నిఫ్టీ 1,172.45 పాయింట్లు- పెరిగింది. ఆటో, ఫార్మా, ఫైనాన్షియల్ కంపెనీ స్టాక్స్ భారీ ర్యాలీ తీశాయి. దాదాపు 2340 షేర్లు ఇవాళ పుంజుకోవడం విశేషం. 1468 షేర్లు క్షీణించాయి. 149 షేర్ల విలువలో ఎలాంటి మార్పు లేకుండా స్తబ్దుగా ఉన్నాయి. టెలికాం, ÷ఖ బ్యాంక్, ఆయిల్ గ్యాస్, ఫార్మా, ఆటో, ఎనర్జీ, ప్రైవేట్ బ్యాంక్ 1-2 శాతం పెరిగాయి. అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి.



## కాంగ్రెస్ నేతలనుచూసి బిజెపి భయపడుతోంది

**అందుకే కాంగ్రెస్ అగ్రనేతలపై కేసులు**

**2029లో బిజెపికి నూకలు చెల్లినట్లే**

**డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, ఏప్రిల్ 17:** కాంగ్రెస్ నేతలను చూసి బిజెపి భయపడుతోందని.. అందుకే తప్పుడు కేసులు పెడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్, సోనియా గాంధీలపై ఈడీ నమోదు చేసిన చార్జ్‌షీట్ కు నిరసనగా హైదరాబాద్ లోని ఈడీ ఆఫీసు ముందు చేపట్టిన ధర్నాలో డిప్యూటీ సిఎం పాల్గొని మాట్లాడారు. సోనియా, రాహుల్ కేసులకు భయపడరని చెప్పారు. బ్రిటిష్ వారికే ఆ కుటుంబం భయపడలేదని.. మోడీకి రాహుల్ గాంధీ భయపడతారా..? అని అన్నారు. దేశం కోసం త్యాగం చేసిన వారి రక్తం రాహుల్ గాంధీలో పారుతుందన్నారు. కేసులు పెడతా.. జైల్లో పెడతా అంటే స్వాతంత్య్ర ఉద్యమంలో నెహ్రూ తలొగ్గలేదని చెప్పారు. కుట్రలో భాగంగానే రాహుల్, సోనియా గాంధీలపై కేసు పెట్టారన్నారు. సంస్థను కాపాడేందుకు ప్రయత్నిస్తే కేసులు పెట్టి విచారణకు పిలుస్తారా అని ప్రశ్నించారు. కేంద్రం తీరును ప్రతి ఒక్కరూ ఎండగట్టాలన్నారు. తప్పుడు కేసులు పెట్టే వ్యవస్థ మారాలన్నారు. కార్పొరేట్ సంస్థలపై బీజేపీ ఆధారపడుతోందని భట్టి ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీకి రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకే కేంద్ర దర్యాప్తు సంస్థలతో తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని ఎమ్మెల్సీ అద్దంఇక దయాకర్ విమర్శించారు. బ్రిటీష్ వలస పాలకులకే వెనకడుగు వేయని కాంగ్రెస్ నాయకులు, మోడీకి భయపడతారని భావించడం బీజేపీ నేతల అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. తమ నేతలపై కుట్రలు పన్నుతున్న మోడీ, అమిత్ షాలపై ఆయన పెద్ద కేడీలు అంటూ తీవ్ర విమర్శలు చేశారు.నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఈడీ ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ టీ-పీసీసీ నేతృత్వంలో హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్య్ర ఉద్యమంలో పోరాడిన కుటుంబాన్ని ఈ రోజు కక్షపూరితంగా టార్గెట్ చేయడాన్ని అడ్డగొట్టాలని, ప్రజలు దీనిపై స్పందించాలని దయాకర్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు సొంత ఇల్లు లేకపోయినా, దేశాన్ని త్యాగాలు చేస్తూ సేవ చేస్తున్నారు. అలాంటి వారి పై కుట్రలు చేస్తే, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ వాదులు ఒక్కటవుతారని హెచ్చరించారు. 2029లో బీజేపీ ప్రభుత్వాన్ని కేంద్రంలో నుంచి గద్దె దించి తిప్పికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీపై జరుగుతున్న కుట్ర దేశ ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని రాజకీయంగా తొలగించాలన్న కుట్ర అని అభిప్రాయపడ్డారు. దేశంలో బీజేపీ విద్వేషాలను వ్యాపింపజేస్తుంటే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రేమను పంచుతున్నాడని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని, అక్రమాలపై ప్రశ్నించే వారిని ఈడీ, ఐటీ- దాడులతో బెదిరించేందుకు ప్రయత్నిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ప్రజలే సరైన గుణపాఠం చెబుతారని దయాకర్ హెచ్చరించారు.

## సచివాలయ ముట్టడికి పార్ట్ టైమ్ అధ్యాపకుల యత్నం



**హైదరాబాద్, ఏప్రిల్ 17:** సచివాలయం వద్ద ఉద్రిక్తత నెలకొన్నది. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, జీవో 21న సవరించాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీల పార్ట్‌టైం అధ్యాపకులు సెక్రటేరియట్‌ను ముట్టడించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. సెక్రటేరియట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, పార్ట్-టైం లెక్చరర్లకు మధ్య వాగ్వాదం, స్వల్ప తోపులాట జరిగింది. అనంతరం వారిని వానుల్లో ఎక్కించి అక్కడి నుంచి తరలించారు. ఈ సందర్భంగా తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, నియామకాల్లో వెయిటేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్సిటీ-ల్లో 900 మంది పార్ట్-టైం అధ్యాపకులు ఉన్నారని, జీవో 21 ప్రకారం రెగ్యులర్ అధ్యాపక పోస్టులు భర్తీ చేస్తే తమ ఉద్యోగాలు పోతాయన్నారు. దీంతో తమ కుటు-ంబాలు రోడ్డుపాలు కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. అధ్యాపక నియామకాల్లో పార్ట్-టైం అధ్యాపకులకు ప్రథమ ప్రాధాన్యం కల్పించాలని కోరారు. జీవో 21కి వ్యతిరేకంగా పార్ట్ -టైమ్ అధ్యాపకులు గత కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించిన విషయం తెలిసిందే.

ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY



## సంపాదకీయం




# గవర్నర్ వ్యవస్థ రద్దు కోసం పోరాడాలి!

సుప్రీం కోర్టు ఇటీవల అనేక చారిత్రక తీర్పులను వెలువరిస్తోంది. అనేక విషయాల్లో మార్గనిరద్దేశనం చేస్తోంది. ఇవన్నీ కూడా పాలకులకు కనువిప్పు కావాలి. రాజకీయ నాయకులపై కేసులు కావచ్చు..వారి ఆస్తులు కావచ్చు.. గవర్నర్ వ్యవస్థ కావచ్చు.. ఇలా అనేక చారిత్రక తీర్పులు వస్తున్నాయి. ఇకపోతే గవర్నర్ వ్యవస్థ ఆరోవేలు లాంటిది. దానితో ఆడుకోవడం రాజకీయ నాయకులకు అవసరం. అందుకే గవర్నర్ వ్యవస్థను ఎత్తేయలేకపోతున్నారు. దేశంలో ఈ వ్యవస్థ వల్ల ఏటా వేలకోట్లు దుర్వినియోగం అవుతున్నాయి. రాజకీయ పాచికలు ఆడేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ఉపయోగించుకుంటోంది తప్ప ప్రజలకు నేరుగా ఉపయోగం లేదు. అంతేకుండా రాష్ట్రాల్లో అనవసర అధికార కేంద్రంగా మారింది. దీనిని ఎత్తేయాలని ఎన్టీఆర్ సహా అందరూ డిమాండ్ చేసినవారే. కానీ వినేదెవ్వరు. వినిపించే దెవ్వరు అన్న చందంగా ఇప్పుడు పరిస్థితి తయారయ్యింది. గవర్నర్ పోస్టు లేకుండా ప్రభుత్వం నడుస్తుంది. కానీ దీనివల్ల ఉపయోగం లేదని తెలిసినా కొనసాగిస్తున్నారు. తమ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఉపయోగిస్తున్నారు. అధికారంలో కాంగ్రెస్, ఉన్నా, ఇప్పుడు బిజెపి ఉన్నా ఒరిగిందేమీ లేదు. అందుకే దివంగత ఎన్టీఆర్ దీని రద్దు కోసం ఆనాడు గట్టిగానే డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు కూడా ఇవ డిమాండ్ చేస్తున్నారు. అయితే కాంగ్రెస్, బిజెపిలు మాత్రం రోరు మెదపడం లేదు. ఇటీవల తమిళనాడు వ్యవహారం తీసుకుంటే ఎంత రచ్చయ్యిందో చూశాం. గతంలో బెంగాల్లోనూ, కేరలలోనూ ఇదే తరహా రాజకీయాలు నడిపారు. తెలంగాణ గవర్నర్గా ఉన్న తమిళిసై సైతం ఇదే తరహాలో వ్యవహరించింది. కేరళ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, తెలంగాణ వంటి పలు రాష్ట్రాల గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ తాబేదార్లుగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. గవర్నర్ల వైఖరిని వ్యతిరేకిస్తూ కేరళ ప్రభుత్వం న్యాయపోరాటం చేస్తోంది. కేరళ ప్రభుత్వం లేవనెత్తిన అంశాల ప్రాధాన్యతను, ఔచిత్యాన్ని ఈ తీర్పు నొక్కిచెప్పింది. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన పలు బిల్లులను నిలిపివేసిన సంగతి తెలిసిందే. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి ఇటీవల సుప్రీంతో చివాట్లు తిన్నారు. అంతేగాకుండా ఆయన ప్రమేయం లేకుండానే బిల్లులను పాస్ చేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పింది. అనేక చారిత్రాత్మక తీర్పులను వెలువరిస్తున్న సుప్రీంకోర్టు.. మరో చారిత్రాత్మక తీర్పుతో తమిళనాడు గవర్నర్ చెంపచెల్లుమనిపించింది.

గవర్నర్ల మితిమీరిన నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఈ తీర్పు...బిజెపి కాంగ్రెస్‌లకు కనువిప్పుకావాలి. కాంగ్రెస్ కాలం నుంచే గవర్నర్ వ్యవస్థను రాజకీయపునరావాస కేంద్రాలుగా మార్చుకుంది. బిజెపి కూడా దానిని కొనసాగించింది. తమిళనాడు గవర్నర్ రవి అనుసరించిన తీరుపై సుప్రీం తీర్పు రాజ్యాంగ వ్యవస్థను బలోపేతం చేసేదిగా ఈ తీర్పు... సహజంగానే డిఎంకె ప్రభుత్వానికి భారీ విజయంగా చూడాలి.. నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఫెడరలిజం బలోపేతానికి జరుగుతున్న పోరాటానికొక ఊతం. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులకో రక్షణ కవచం. ఈ తీర్పు ఒక్క తమిళనాడుకు మాత్రమే పరిమితమైనది కాదు. మొత్తం భారతదేశంలోని రాష్ట్రాలన్నింటికీ సంబంధించినది. జస్టిస్ జె.బి.పార్దివాలా, జస్టిస్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పు సూటిగా ఉంది. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవు. అంతేకాదు గవర్నర్లు ఎంతో ఉండాలో నిర్దేశించింది. నెలలోగా బిల్లులను ఆమోదించాలని చెప్పింది. లేకుంటే అవి బిల్లులగా మారుతాయని తేల్చింది. ఈ తీర్పు ఎలాంటి అనుమానాలు లేకుండా చాలా స్పష్టంగా వుంది. గవర్నర్లంటే... కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేసే దుస్సంప్రదాయానికి ఈ తీర్పు చెల్లుచీటీ రాసింది. బిజెపి ఎక్కడా ఈ తీర్పుపై మాట్లాడ లేదు. రాజ్యాంగానికి దెబ్బపడకుండా చూస్తామని చెప్పలేదు. గవర్నర్ అంటే కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో మెలగవలసిన వ్యక్తి కాదని, ఆ పదవి రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర వ్యవస్థ అని గతంలో 'ఎస్.ఆర్ బొమ్మై వర్సెస్ భారత ప్రభుత్వం' కేసులో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. తాజాగా తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను ఆమోదించకుండా తనవద్దే తొక్కిపెట్టిన గవర్నర్ వైఖరిని సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా తప్పుబట్టింది. 'కీలకమైన 10 బిల్లులను ఆమోదించకుండా తన వద్దనే తొక్కిపెట్టి , ఆయన తీసుకున్న నిర్ణయం, వ్యవహరించిన తీరు చట్టవిరుద్ధం, ఏకపక్షం' అని అభివర్ణించింది. తమిళనాడు గవర్నర్ రవి తన నియామకం జరిగిన నాటినుంచీ ఇలాగే వ్యయహరించారు. ఒకసారి శాసనసభ బిల్లులను ఆమోదించిన తర్వాత వాటిపై నిర్ణయం తీసుకోవడానికి న్యాయస్థానం కాలపరిమితిని కూడా నిర్దేశిరచింది. ఈ బిల్లులకు సంబంధించి గవర్నర్ తీసుకున్న చర్యలన్నీ రద్దవుతాయని, అసెంబ్లీ... గవర్నర్‌కు తిరిగి పంపిన తేదీ నుంచి ఈ బిల్లులన్నీ ఆమోదం పొందినట్లు పరిగణించాలని సుప్రీం స్పష్టం చేసింది. అంతేకాదు, గవర్నర్ రవి చిత్తశుద్ధితో వ్యవహరించలేదని కోర్టు తప్పుబట్టింది. ప్రజలచే ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాల సలహా మేరకు గవర్నర్ వ్యవహరించాలని, రాష్ట్రాలను వీటో చేసే అధికారం రాజ్యాంగం వీరికి ఇవ్వలేదని కోర్టు పునరుద్ఘాటించింది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావసరాలు, సంక్షేమం కోసం చట్టాలను రూపొందిస్తాయి. వాటిని నిరోధించే వైఖరి రాజ్యాంగ విరుద్ధం. రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డుపడటం గవర్నర్ పని కాదని ఎత్తిచూపుతూ...గవర్నర్ రవి అడ్డుకున్న పది బిల్లులను సుప్రీం ఆమోదించింది. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని సమర్థించే ఈ తీర్పు...అసెంబ్లీ హక్కులను హరించే గవర్నర్ల వైఖరికి ఒక హెచ్చరిక. కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాలకు చెంపపెట్టు లాంటిదని కడా చెప్పకతప్పదు. అంబేద్కర్ యంతికి ముందు వచ్చిన ఈ తీర్పు రాజ్యాంగాన్ని కాలరాస్తున్న వారికి కనువిప్పుకావాలి. ఈ సందర్భంగా ఉటంకించిన సుప్రీంకోర్టు పాలకులకు గట్టిగానే చురకలు వేసింది. ఈ క్రమంలో వచ్చిన ఈ తీర్పుతో...అస్పష్టతకు తెరపడింది. బిల్లులపై సంతకం చేయడానికి రాజ్యాంగం నిర్దిష్ట సమయాన్ని పేర్కొనలేదని చేసే వాదనలకు సుప్రీంకోర్టు చెక్ పెట్టింది. ఈ తీర్పుతో అయినా గవర్నర్ వ్యవస్థ పనిలేదని గుర్తించాలి. దీనిని రద్దు చేసేందుకు అంతా ఉద్యమించాలి.

# ఆక్రమిత కాశ్మీర్ నుంచి ఖాళీ చేయండి

### పాక్‌కు అల్టిమేటమ్ ఇచ్చిన భారత్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 :**కశ్మీర్ గురించి పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ చేసిన వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం గట్టిగా జవాబు ఇచ్చింది. చట్టవిరుద్ధంగా ఆక్రమించిన కాశ్మీర్ భూభాగాన్ని ఖాళీ చేయడమే కశ్మీర్ తో దాయాదికి ఉన్న సంబంధమని స్పష్టం చేసింది. ముందుగా ఆక్రమిత కాశ్మీర్‌ను కాళీ చేయాలని డిమాండ్ చేసింది. విదేశీ భూభాగం జీవనాడి ఎలా అవుతుందని, కశ్మీర్ భారత భూభాగం, అంతర్భాగమని తేల్చిచెప్పింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడారు. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ మాట్లాడుతూ.. కశ్మీర్ విషయంలో మా వైఖరి సరైనది. ఆ ప్రాంతం మా జీవనాడి. దానిని మేం మర్చిపోలేమని వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే భారత్ స్పందన వచ్చింది. ఈ అంశంలో మనదేశం ఎప్పటికప్పుడు తన వైఖరిని బలంగా వినిస్తోంది. కఆక్రమిత కాశ్మీర్ నుంచి పాక్ వెళ్లిపోవడమే ఇప్పుడున్న ప్రధాన డిమాండ్ అన్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ లేకుండా జమ్మూకశ్మీర్ అసంపూర్ణమని గతంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. పొరుగుదేశం అక్కడ ఉగ్రవాద శిక్షణ శిబిరాలు నడిపిస్తోందని ఆరోపించారు. పాకిస్థాన్‌కు పీవోకే విదేశీ భూభాగం అవుతుందే తప్ప మరొకటి కాదని అన్నారు. అందుకే ఆ ప్రాంతంలో ఉగ్రవాద వ్యాపారాన్ని సాగిస్తోందన్నారు. ఇటీవల ఐరాస వేదికగా భారత్ ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. ఐక్యరాజ్యసమితిలో శాంతి పరిరక్షణ సంస్కరణలపై జరుగుతున్న చర్చల్లో జమ్మూకశ్మీర్‌పై అనవసర ప్రస్తావన తీసుకొచ్చిన దాయాదికి న్యూదిల్లీ గట్టిగా చురకలంటించింది. భారత కేంద్రపాలిత ప్రాంతమైన కశ్మీర్‌పై పాకిస్థాన్ ప్రతినిధి మరోసారి అనవసర వ్యాఖ్యలు చేశారు. ఇలా పదేపదే ఈ అంశాన్ని లేవనెత్తడం వల్ల వారు చేసే చట్టవిరుద్ధ వాదనలు నిజమైపోవు. ఇలాంటి ప్రయత్నాలతో వారు ప్రోత్సహిస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని సమర్థించుకోలేరు. జమ్మూకశ్మీర్ ఇప్పటికీ, ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే. ఈ ప్రాంతంలోని కొంత భూభాగం ఇప్పటికీ పాక్ ఆక్రమణలోనే ఉంది. దాన్ని ఖాళీ చేయాల్సిందేనని ఐరాసలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ హితవు పలికారు. ప్రపంచ ఉగ్రవాద కేంద్రంగా పాకిస్థాన్ గడించిన ఖ్యాతి.. ఆ దేశం ఎంత ప్రయత్నించినా పోదు. ఉగ్రదాడులకు పాల్పడినవారిని ఆ దేశం ఇప్పటికీ కాపాడుతోంది. ముంబయి ఉగ్రదాడుల కుట్రదారు తహవ్వుర్ రాణా అప్పగింత ఆ విషయాన్ని పాక్‌కు గుర్తుచేస్తుందని అని జైస్వాల్ అన్నారు.



# చిన్నారులు పోషకాహారం తీసుకోవాలి

### ఐసిడిఎస్ సూపర్ వైజర్ కుమారి

ఉద్యమ కెరటం, వాంకిడి : చిన్నారులందరికీ పోషకాహారం తప్పనిసరి అని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బి .కుమారి తెలిపారు. వాంకిడి మండలములోని ఇందాని గ్రామ పంచాయతీ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారం లోపిస్తే ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులతో పాటు గర్భిణులకు, బాలింతలకు పోషకాహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యకరమైన సమాజం అవసరమన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో పాలు, కోడిగుడ్లు, ఇతర ఆహార పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. పౌష్టికాహారంలో లోపం తలెత్తినట్లయితే ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతోందో వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దినేష్,యూనిసెఫ్ కో ఆర్డినేటర్ నరేష్,జిల్లా మహిళా సాధికార కేంద్రం జిల్లా సమన్వయ కర్త బి .శారద,జిల్లా బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ డో%శీ%గ్రి ప్రవీణ్ కుమార్ , అంగన్‌వాడీలు చంద్రకళ,లక్మి, జ్యోతి, భాగ్య, సుగుణ, ఎఎన్ఎం కాంత, మమత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు


# మరోమారు రాహుల్ అమెరికా పర్యటన

### 21,22 తేదీల్లో ఖారారైనట్లు వెల్లడి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 17:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మరోమారు అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారైంది. ఆయన ఈనెల 21 నుంచి 22 వరకు అగ్రరాజ్యం యూఎస్‌లో పర్యటించనున్నారు. ఆ పార్టీ నేత పవన్ ఖేడా గురువారం ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఏప్రిల్ 21, 22 తేదీల్లో రాహుల్‌గాంధీ యూఎస్ లో పర్యటిస్తారని ఖేడా తెలిపారు. ఈసందర్భంగా ఆయన రోడ్ ఐలాండ్‌లోని బ్రౌన్ యూనివర్సిటీని సందర్శిస్తారన్నారు. ఆ వర్సిటీ–లోని విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడతారని తెలిపారు. దీనికి ముందు ఆయన ఎన్నారై సంఘ సభ్యులతో పాటు ఇండియా ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యులతోను సమావేశమవుతారని వెల్లడించారు. ఇక, గతేడాది సెప్టెంబరులో రాహుల్ మూడ్రోజులు యూఎస్‌లో పర్యటించారు. ఈ పర్యటన సమయంలో ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో రాహుల్ రిజర్వేషన్లు, భారత్‌లో మతస్వేచ్ఛ వంటి అంశాలపై మాట్లాడారు. ఈ వ్యాఖ్యలు దేశీయంగా తీవ్ర దుమారం రేపాయి. సిక్కులను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. భాజపా ఆయన మాటలను ఖండించింది. విదేశాల్లో భారత్ పరువు తీస్తున్నారని మండిపడింది.

# పిడించే రాక్షసులు.. లక్షల్లో వసూలు!?

- అక్రమార్కులకు , అవినీతి చేసే వారికి వెన్నుముక ఈ అధికారులు....?
- అవినీతి నిరోధక శాఖ ప్రత్యేక దృష్టి సారించాలి....



**ఉద్యమ కెరటం , నిజామాబాద్ :** జిల్లాలో కొందరు ప్రభుత్వ అధికారులు అక్రమంగా రవాణాలను కొనసాగిస్తున్నారని ఆరోపణాలు వినిపిస్తున్నాయి. దో నంబర్ దందాలు చేస్తున్న వారి దగ్గర నుండి వసూళ్లు చేస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమ మొరం రవాణా , ఇసుక రవాణా చేసే వారు ముందస్తుగానే కొందరు అధికారులను మేనేజ్ చేసుకుని దో నంబర్ దందాలు దర్జాగా కొనసాగిస్తున్నారనే మాటలు సర్వత్రం వినబడుతున్నాయి. ఇదే ఆసరాగా చేసుకుని అక్రమార్కులు లక్షల్లో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. అక్రమ దందాలతో అక్రమార్కులు లక్షల రూపాయలు అర్జిస్తున్నారు. అలాగే పేద వారికి ప్రభుత్వ కార్యాలయంలో ఎలాంటి పనులు చేయించాలన్న కొందరు కింద స్థాయి నుంచి పై స్థాయి వరకు అధికారులు లంచాలు అడుగుతున్నారనీ కొందరు స్థానిక ప్రజలు తెలుపుతున్నారు. భూ వివాదాల కోసం, కేసులు పేడితే సివిల్ మ్యాటర్లను సైతం పోలీస్ స్టేషన్ లోనే కతం చేసి వారి దగ్గర నుండి కొందరు అధికారులు డబ్బులు డిమాండ్ చేసి సెటిల్మెంట్లు చేస్తున్నారని సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ మధ్య కాలం లో అవినీతి నిరోధక శాఖ అధికారులు (Acb)రాష్ట్ర వ్యాప్తంగా అవినీతి చేసిన అధికారులను కట్టడి చేస్తున్న కొందరు అధికారులు ఇంకా లంచాల తీసుకుంటు ప్రజా సొమ్ము దోపిడీ ఆపడం లేదు. ప్రభుత్వం దగ్గర నుండి లక్షల్లో జీతాలు తీసుకుంటూ ప్రజల కోసం పనిచేయాల్సిన అధికారులు లంచాలు తీసుకోవడం న్యాయమా అన్నట్టు స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. వాస్తవానికి అధికారులు లంచాలు తీసుకుంటున్నరా లేక ఇవి ఆరోపణలు మాత్రమేనా అన్నట్టు కొందరు స్థానిక ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు. అవినీతి నిరోధక శాఖ అధికారులు ,ఉన్నత స్థాయి అధికారులు సత్య, అసత్యలను గ్రహించి నిజామాబాద్ జిల్లాలో .పనిచేస్తున్న ప్రభుత్వ అధికారుల పైన ప్రత్యేక దృష్టి సారించలని అవినీతి చేస్తున్న అధికారుల పైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# భూభారతి ద్వారా సమస్యల సత్వర పరిష్కారం

• జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఉద్యమ కెరటం, వాంకిడి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా భూ సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని వాంకిడి మండల కేంద్రంలో గల రైతు వేదికలో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా హక్కులు, భూ సమస్యలు సత్వర పరిష్కారం జరుగుతాయని తెలిపారు. భూభారతి చట్టం రైతులకు ఎంతో మేలు చేస్తుందని, ఈ చట్టం వల్ల నిజమైన భూమి యజమానికి న్యాయం జరుగుతుందని తెలిపారు. ధరణి స్థానంలో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తీసుకు వచ్చిందని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉందని, భూ సమస్యల పరిష్కారంలో అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. తహసిల్దార్ జారీ చేసిన ఆర్డర్ పై రాజస్వ మండల అధికారికి అప్పీలు చేసుకోవచ్చని, రాజస్వ మండల అధికారి జారీ చేసిన ఆర్డర్ పై కలెక్టర్ కు అప్పీలు చేసుకునే వెసులుబాటు తీసుకువచ్చిందని తెలిపారు. ఇది వరకు ధరణి పోర్టల్ లో ఈ అవకాశం లేదని, విరాసత్ పట్టా మార్పిడి పై సంబంధిత పట్టాదారులకు నోటీసులు జారీ చేసే విధానాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. కొనుగోలు, దానం, తనఖా, పాలు పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులలో మార్పు చేసి పట్టాదారు పాసు పుస్తకాన్ని జారీ చేస్తారని, ఈ ప్రక్రియ ఒకేరోజులో పూర్తి అయ్యే విధంగా చట్టంలో పొందుపరిచారని తెలిపారు. భూభారతిలో చాలా సులభమైన మాడ్యూల్ తీసుకురావడం జరిగిందని, ఇది రైతులకు ఎంతో మేలు చేస్తుందని, ప్రతి రైతు భూభారతి చట్టంలోని హక్కులు, అంశాలపై



అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రియాజ్ అలీ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రవీణ్, రైతులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇంద్రవెల్లి అమర వీరుల సంస్మరణ సభను

# విజయవంతం చేయండి



ఉద్యమ కెరటం,ఉట్నూర్ : ఈనెల 20న ఇంద్రవెల్లి మండల కేంద్రంలో జరిగే అమరవీరుల సంస్మరణ సభకు రావాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ను రగల్ జెండా కమిటి సభ్యులు ఉట్నూర్ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసీ,ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అమరుల వీరుల సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర నలుమూలల నుండి ఆదివాసీలు, మేధావులు, కార్మికులు, కర్షకులు, ప్రతి ఒక్కరూ పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సభకు ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క రానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రగల్ జెండా కమిటి అధ్యక్షుడు తోడసం నాగోరావు,మాజీ అధ్యక్షుడు కోరెంగ సుంకటరావు, ఆదివాసీ సంఘాలు నాయకులు మెస్రం నాగనాథ్, జుగ్నాక భారత్, దుర్వ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి కోసం మహిళల ధర్నా

ఉద్యమ కెరటం, తాండూర్: తాండూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని మేదరి వాడలో గత రెండు నెలలుగా తాగునీరు సరిగా రాకపోవడంతో మహిళలు విసుగు చెంది గురువారం తాండూర్ నుండి ఐబీ వెళ్లే రహదారిపై ఖాళీ బిందెలతో రాస్తారోకో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తాండూర్ గ్రామపంచాయతీ వారు సరఫరా చేసే తాగునీటి పైపులైను లీకేజీలై రోడ్డుపై నీరు ప్రవహిస్తూ నీరు ప్రవహిస్తుందని దీంతో గృహాలకు సరిపడా త్రాగునీరు అందడం లేదని దీంతో త్రాగునీటి కోసం తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. తాగునీటి ఎద్దడి పైపులైను లీకేజీలపై గ్రామపంచాయతీ అధికారులకు, సిబ్బందికి తెలిపినను రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్నారనీ ఆరోపించారు. అలాగే మిషన్ భగీరథ త్రాగునీరు సైతం రావడంలేదని ప్రజలు మహిళలు వాపోయారు. తాగునీటి కోసం శాశ్వత పరిష్కారం చూపేవరకు రాస్తారోకో ధర్నా విరమించేది లేదని మహిళలు రోడ్డుపై భీష్మించుకొని కూర్చున్నారు. మహిళల రాస్తారోకో ధర్నాతో ఎటువైపు వాహనాలు అటువైపు నిలిచిపోయాయి. దీంతో ట్రాఫిక్ నిలిచిపోయింది.



రాస్తారోకో ధర్నా విషయం తెలుసుకున్న తాండూర్ గ్రామపంచాయతీ ఈవో దొండ దివాకర్, తాండూర్ పోలీసులు సంఘటన స్థలం వద్దకు చేరుకొని మహిళలకు భరోసా ఇచ్చారు. మేదరి వాడ ప్రజల సౌకర్యార్థం వాటర్ ట్యాంక్ సమీపమున క్రొత్తగా బోరు బావిని వారం రోజులలో ఏర్పాటు చేయిస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు రాస్తారోకో ధర్నాను విరమించారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ జాతర

ఉద్యమ కెరటం, తాండూర్:తాండూర్ మండలం మాదారం సెక్టార్ పరిధిలో గురువారం పోషణ అభియాన్ లో భాగంగా అంగన్వాడి -3 కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి సిడిపిఓ స్వరూప రాణి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరంపోషణ పక్షం ప్రతిజ్ఞ చేయించారు .ఈ కార్యక్రమంలో తాండూర్ తహసిల్దార్ ఇమ్రాన్ ఖాన్, ఎంపిడివో శ్రీనివాస్, ఎస్సై సౌజన్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ పేరం శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి కాపర్తి సుభాష్,మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ దామోదర్ రెడ్డి,ఐసీడీఎస్ సూపర్ వైజర్, అంగన్ వాడి టీచర్లు, పోషకులు, గర్భిణులు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి పట్టివేత

## ఇద్దరిపై కేసు నమోదు

ఉద్యమ కెరటం నేరడిగొండ : మండలంలోని లింగట్ల గ్రామంలో కొందరు వ్యక్తులు గంజాయి అమ్ముతున్నట్టు విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జుల్ఫీకర్ అహ్మద్ సిబ్బంది లింగట్ల గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. అదే క్రమంలో సాబ్లె రంజిత్, సాబ్లె సంజీవ్ అనే వ్యక్తులు గంజాయితో పట్టుబడ్డారు. సాబ్లె రంజిత్ వద్ద సుమారు (184) గ్రాముల ఎండు గంజాయి, అదేవిదంగా సాబ్లె సంజీవ్ వద్ద సుమారు (223) గ్రాముల డ్రై గంజాయి లభించిందని జుల్ఫీఖార్ అహమ్మద్,విలేకరులకు తెలిపారు.ఈ మేరకు గంజాయి ని స్వాదిన పరుచుకొని ఇద్దరి పై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఎవరైనా గంజాయి అమ్మిన, కలిగి ఉన్న, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడిలో సంభందిత శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పెట్రో, గ్యాస్ ధరలు వెంటనే ఉపసంహరించుకోవాలి



ఉద్యమ కెరటం, బెల్లంపల్లి: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ నిత్యవసర సరుకులు ధరలను ఉపసంహరించుకోవాలని బెల్లంపల్లి అంబేద్కర్ చౌరస్తాలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ డిమాండ్ (ఓపిడిఆర్ ) ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ అధ్యక్షుడు అంబాల మహేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాల కాలంలో పేద ప్రజలకు చేసింది శూన్యం అని, ప్రచారం చేసుకునేది 100% అమలు చేసేది 10% ఇది మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలలో భాగమే అని, దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభం లో కూరుకుపోయింది అని అన్నారు. సామాన్య ప్రజలు జీవించడానికి కొనుగోలు చేసుకోవడానికి వీలు లేకుండా కేంద్ర ప్రభుత్వం తాను ఇష్టం వచ్చిన విధంగా నిత్యవసర సరుకుల ధరలు పెంచివేసింది. దీని ద్వారా సామాన్య పేద ప్రజలు రోడ్డుపైన పడవలసిన పరిస్థితి ఏర్పడ్డది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ డీజిల్ పెట్రోల్ నిత్యవసర సరుకుల ధరలను తక్షణమే ఉపసంహరించుకోని పేద ప్రజలకు అండగా ఉండాల్సిన బాధ్యత ఉంది లేని పక్ష%శీ%లో ప్రజలు భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వాన్ని క్షమించబోరని తగిన గుణపాఠం చెప్తారని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ( ఓపిడిఆర్ ) కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఈ యొక్క కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం జిల్లా అధ్యక్షులు ఏన్నం శంకర్, బంక నారాయణ, వెంకటేశ్వర గౌడ్, మాణిక్, యాదగిరి, మల్లయ్య, కనకరాజు, సునీత, లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లి సభ ఏర్పాట్ల పరిశీలన



ఉద్యమ కెరటం,ఇంద్రవెల్లి: ఈ నెల 20న ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద అమరవీరుల సంస్మరణ సభను ప్రభుత్వం మొదటిసారి అధికారికంగా నిర్వహిస్తుందని కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ తెలిపారు.గురువారం ఇంద్రవెల్లి అమ-రవీరుల స్థూపాన్ని సందర్శించి,సభ ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమరవీరుల స్తూపం పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి పనుల కోసం కోటి రూపాయలు కేటాయించటం జరిగిందని అన్నారు.సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,ప్రజలు భారీగా తరలి వచ్చి శాంతియుతంగా అమరవీరులకు నివాలర్పించాలన్నారు. సంస్మరణ సభకు రాష్ట్ర మంత్రి సీతక్క హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు విశాల్ పరత్వాగ్,మండల అధ్యక్షురాలు లక్ష్మీబాయి,యాకుబ్ భేగ్, తులసిరామ్, గోపీనాథ్, పీరాజి,గణేష్, నారాయన్, భగవాన్, సునిల్ జాదవ్, సంతోష్ జాదవ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ కుటుంబంపై బీజేపీ కక్ష



ఉద్యమ కెరటం,ఇంద్రవెల్లి: దేశం కోసం ప్రాణాలర్పించిన గాంధీ కుటుంబంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంటు ఇంచార్జ్ ఆత్రం సుగుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ కేసుల పేరుతో వేధింపులకు గురి చేయటాన్ని నిరసిస్తూ ఇంద్రవెల్లి మండల కేంద్రంలో రాస్తారోకో చేపట్టారు.కేంద్ర ప్రభుత్వ తీరును ఖండిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ పోరాడుతుంటే అది తట్టుకోలేని మోడీ, అమిత్ షా కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ కేసుల పేరుతో వేధింపులకు గురి చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. దేశంలో కాంగ్రెస్ బలపడుతుంది అని ఇలా ఈడీ కేసులతో ఇబ్బందులకు గురి చేస్తే రాబోవు రోజుల్లో బిజెపికి ప్రజలు గుణపాఠం చెప్తారని అన్నారు.దేశం కోసం ప్రాణాలర్పించిన గాంధీ కుటుంబం పై బురదజల్లడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY



# ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లింపు ప్రక్రియ వేగవంతం చేయాలి

## పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్



ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ : లే అవుట్ లేని భూముల క్రమబద్ధీకరణ కోసం ఎల్ ఆర్ ఎస్– 2020 పథకంలో భాగంగా అందిన దరఖాస్తులలో అర్హులైన లబ్ధిదారులు రుసుము త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రము పాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ అధికారులతో ఎల్ ఆర్ ఎస్ రుసుము వసూలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ ఎల్ ఆర్ ఎస్ – 2020 పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన లబ్ధిదారులు త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రుసుములో 25 శాతం మినహాయింపు తో ఈ నెల 30వ తేదీ వరకు చెల్లించే విధంగా ప్రక్రియను వేగవంతం చేయాలని, రుసుము చెల్లించిన వారికి ప్రొసీడింగ్స్ అందజేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్ లతో కలిసి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్.ఆర్.ఎస్. పథకం క్రింద 7 వేల 212 దరఖాస్తులు అందాయని, విచారణ అనంతరం 5 వేల 470 అర్హులైన దరఖాస్తుదారులు రుసుము చెల్లించాల్సి ఉండగా ఇప్పటి వరకు 1 వేయి 22 మంది దరఖాస్తుదారులు రుసుము చెల్లించారని తెలిపారు. మిగిలిన వారి నుండి రుసుము వసూలు చేసే విధంగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. 25 శాతం మినహాయింపుతో ఈ నెల 30వ తేదీ వరకు చెల్లించే విధంగా కార్యదర్శులు, వార్డు అధికారులకు దరఖాస్తుదారులను సంప్రదించి సకాలంలో రుసుము చెల్లించే విధంగా అవగాహన కల్పిస్తున్నామని, ఇప్పటివరకు రుసుము చెల్లించిన 328 మందికి ఎల్.ఆర్.ఎస్. ప్రొసీడింగ్స్ అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి యశ్వంత్, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేరం చేస్తానంటూ పోస్ట్

## యువకులపై కేసు నమోదు



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** రెండు నెలల క్రితం ఫిబ్రవరి 24న ఆదిలాబాద్ పట్టణంలోని క్రాంతి నగర్ వద్ద జరిగిన హత్య కేసుల్లో ప్రధాన నిందితులైన గోల్డెన్ కార్తీక్, సిద్ధూ, సాయిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే, ఈ హత్యకు ముందు ఈ ముగ్గురితోపాటు ప్రస్తుతం కేసు నమోదు అయిన కొత్తూరి సాయి వర్ధన్, కావలే ఆశిష్, కొచ్చాడే నీలేష్ లు ఆ హత్య గురించి 307 అయిపోయింది, నా పవర్ 302 అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన కారణంగా ముగ్గురిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఆదిలాబాద్ టూ టౌన్ సిఐ కరుణాకర రావు తెలియజేశారు. అదేవిధంగా ఈ ముగ్గురిని అరెస్టు చేస్తున్న క్రమంలో గంజాయి సేవించారని పరీక్ష చేయగా, అందులో కొత్తూరు సాయి వర్ధన్, కావలి ఆశిష్, లు గంజాయి సేవించారని నిర్ధారణ కాగా వీరిద్దరిపై గంజాయి కేసు కూడా నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ముగ్గురిపై ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 166/25 తో ఐటీ ఆక్ట్ తో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా, బెదిరించేలా పోస్టులను పెట్టిన, కత్తులతో బెదిరించేలా పోస్టులను పెట్టిన వారిపై కేసుల నమోదు చేయబడతాయని హెచ్చరించారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం అహర్నిశలు పాటుపడుతుందని తెలిపారు.

# తల్వార్లతో సోషల్ మీడియాలో పోస్ట్



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** బుధవారం రాత్రి గుడిహత్నూర్ మండలంలో మహంకాళి ఆలయం వద్ద సునీల్ తరుణ్ అనే వ్యక్తుల పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఇద్దరు వ్యక్తులు ముండే వెంకట్,నరేష్, అనే ఇద్దరు యువకులు తల్వార్లతో సోషల్ మీడియాలో పోస్టులను పెట్టగా గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ లో వీరిద్దరిపై పలు సెక్షన్ల కింద కేసును నమోదు చేయడం జరిగిందని సిఐ భీమేష్ గురువారం విలేకరులకు తెలిపారు. వీరు కత్తులతో తల్వార్లతో ఫోటోలు దిగి వాట్సాప్ నందు స్టేటస్ పెట్టుకుని ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇలాంటి దుశ్చర్యలను ఎవరైనా పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, అదేవిధంగా సర్కిల్ పరిధిలో ఎవరైనా కత్తులతో గాని ఆయుధాలతో గాని తల్వార్లతో గాని ఫోటోలు దిగి సోషల్ మీడియా నందు ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా ఎలాంటి పోస్టులు పెట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇలాంటి దృశ్యాలకు పాల్పడకుండా యువత ను తల్లిదండ్రులు ప్రత్యేక ద్రుష్టి పెట్టాలని సూచించారు.

# దేశిదారు విక్రేతల అరెస్ట్



**ఉద్యమ కెరటం ఆదిలాబాద్:** తాంసీ మండంలంలో బుధవారం ఆదిలాబాద్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ శాఖ అధికారులు నిర్వహించిన దాడులలో తాంసి నుండలంలోని లీంగూడ గ్రామానికి చెందిన ఆత్రం దేవోరావ్ టేకం బర్కత్ రావులు రూ. 10,వేల విలువ గల 90 మి.లీ పరిమాణంగల (280) అక్రమంగా దేశిదారు మద్యం సిసాలను మహరాష్ట్ర నుండి తీసుకువచ్చి లీంగూడ గ్రామంలో విక్రయిస్తుండగా పట్టుబడ్డారు. సదరు వ్యక్తులను.. అరెస్ట్ చేసి జైలుకు తరలించినట్లు ఎక్సైజ్ ఇనస్పెక్టర్ రేండ్ల . విజేందర్ గురువారం తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, దేశిదారు కాని నాటు సారా విక్రయాలు తదితర చట వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని ఎక్సైజ్ ఇనస్పెక్టర్ హేచ్చరించారు. ఈ దాడులలో ఎక్సైజ్ సిబ్బంది హనుమంతు, శ్రధర్ పాల్గోన్నారు.

# పశువులకు వ్యాధి నివారణ టీకాలు



**ఉద్యమ కెరటం, తిర్యాణి :** మండలంలోని విజయనగరం గ్రామంలో ఆవులు, గేదెలకు గురువారం గాలి కుంట వ్యాది నివారణ టికాలు 78పశువులకు వేశారు. పశువులకు ఎటువంటి అనారోగ్య కారణాలు కనబడ్డా వెంటనే పశువైద్యశాలను సందర్శించాలని వైద్యాధికారి సాగర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాదికారి సాగర్ సిబ్బంది సురేష్, మనోహర్, రాకేష్. పాల్గొన్నారు.

# భూభారతిపై అవగాహన ఉండాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం అమలు పై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. భీంపూర్ మండలం లో గురువారం భూ భారతి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని జయ జయ హే తెలంగాణ పాట తో జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భూ భారతి అవగాహన సదస్సు కార్యక్రమంలో భూ భారతి కొత్త ఆర్ ఓ ఆర్ చట్టం పై తహసిల్దార్ ప్రియ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు భూ భారతి చట్టం పై సందేహాలను కలెక్టర్ కు వివరించిన అనంతరం తహసిల్దార్ వారి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం పై గ్రామస్తులు అందరికీ తెలుసుండాలని ,అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూ భారతి చట్టం పై అవగాహనను కల్పించుకొని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ వినోద్ కుమార్, డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డీ, తహసిల్దార్ ప్రియ, ప్రత్యేక అధికారి కిసాన్, డిఎఓ శ్రీదర్ స్వామి, మండల కన్వీనర్ అశోక్, మాజీ సర్పంచ్ లింబాజి, రైతులు , తదితరులు పాల్గొన్నారు.

# పశువు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ఉద్యమ కెరటం, నేరడిగొండ:** పశువులకు సోకే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని పశు వైద్య శాఖ అధికారి డాక్టర్. జీవన్ రాథోడ్ అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని తేజాపూర్, వాంకిడి గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. పశువులకు వ్యాధులు సోకకుండా ముందస్తుగా నివారణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఉచిత సామూహిక గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువులకు తప్పనిసరిగా వేయించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రైతులు పాల్గొన్నారు.





# ఫోన్ల రికవరీ

**ఉద్యమ కెరటం, కౌటాల:** మండల లోని పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన సెల్ ఫోన్ యజమానులు తమ ఫోన్ ఎక్కడో పడిపోయిందని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, సీఈఐఆర్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఫోన్లను గురువారం ఎస్ఐ ఎన్ మధుకర్ తో కలిసి సీఐ ముత్యం రమేష్ బాధితులకు అప్పజెప్పారు. ఈ సందర్భంగా సిఐ ముత్యం రమేష్ మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్న దొంగతనానికి గురైనా సమీప పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసి ఫోన్ వివరాలను సీఈఐఆర్పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. దీని ద్వారా ఫోన్ను పొందే అవకాశం ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరికైనా మొబైల్ ఫోన్లు,అనుమానిత వస్తువులు ఇతర విలువైన వస్తువులు దొరికితే సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించలని సూచించడం జరిగింది.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ఉద్యమ కెరటం, గంభీరావు పేట :** గంభీరావు పేట మండలంలోని నర్మాల గ్రామంలో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ కోమిరిశెట్టి విజయ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని వరి ధాన్య కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మారుతీ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, ఏ ఎం సీ డైరెక్టర్లు, సీఏ లు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఓరగంటి నర్సింలు, కాంగ్రెస్ కార్యకర్తలు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# తాగునీటి సమస్యపై సమావేశం




**ఉద్యమ కెరటం, తాండూర్:** తాండూర్ మండలం మాదారం టౌన్షిప్‌లోని మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ బుధవారం గోలేటి జీఎం పరిధిలోని రహదారిపై ఆందోళన చేసిన విషయం విధితమే. గురువారం సింగరేణి గోలేటి ఏరియా సివిల్ డి జి ఎం మదీనా భాష ,ఏఈ రాజేంద్రప్రసాద్, సూపర్వైజర్ శ్రీనివాస్‌లో కార్మిక కాలనీలో వాటర్ సమస్య పనితీరును సందర్శించారు. ట్యాంకుల ద్వారా ఫిల్టర్ బెడ్‌లో మోటార్ల సహాయంతో ట్యాంకు నింపే ప్రయత్నం చేయడంతో పాటు మరోవైపు ట్యాంకర్ల ద్వారా మంచినీటిని అందిస్తున్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ వారు కూడా ఉదయం నుండి ట్యాంకర్ల ద్వారా వారు కూడా నీటిని అందిస్తున్నారు. టౌన్షిప్‌లో మరోసారి మంచినీటి సమస్య తలెత్తకుండా సింగరేణి అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని ఏ విధంగా అందించాలని సంబంధిత అధికారులతో కూడా చర్చించడం జరుగుతుంది. మాదారం టౌన్షిప్ లో నీటి సప్లై నిలిచిపోవడంతో సింగరేణి అధికారులు ప్రభుత్వ అధికారులుతాండూర్ ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్ మరియు కాంగ్రెస్ నాయకులు సూరం రవీందర్ రెడ్డి, నాయకులు ఐ ఎన్‌టియుసి నాయకులు పేరం శ్రీనివాస్ సివిల్ డిపార్ట్మెంట్ ఎస్సీసీఎల్ ఇంజనీర్లు, వాటర్ సప్లై ఇంజనీర్లు కలిసి మాదారంలో నీటి సప్లై గురించి చర్చించడం జరిగింది ప్రభుత్వం ఇచ్చే నీటిని సరఫరా చేయుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య ఫైట్

- ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద కేటీఆర్ ఫోటో లేదని బీఆర్ఎస్ నాయకుల ఆందోళన
- బీఆర్ఎస్ నాయకులకు స్టేషన్‌కు తరలించిన ఎస్సై





**ఉద్యమ కెరటం, గంభీరావుపేట :** గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ కోమిరిశెట్టి విజయ తిరుపతి, వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి, స్థానిక తహసీల్దార్ తిరుపతి రెడ్డి హాజరయ్యారు. అదే సమయంలో అక్కడ స్థానిక బీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో స్థానిక శాసనసభ్యుడు, మాజీ మంత్రి కేటీఆర్ ఫోటో లేకపోవడంతో బీఆర్ఎస్ నాయకులు అధికారులపై మండిపడ్డారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్ కాంగ్రెస్ నాయకులు పర్శ హన్మాండ్లు, బీఆర్ఎస్ నాయకులు వెంకట్ యాదవ్, లింగం యాదవ్ మధ్య మాటల యుద్ధం కొనసాగి కొట్టుకునే స్థాయికి వెళ్లారు. సంఘటన స్థలానికి స్థానిక ఎస్సై ప్రేమ నందం చేరుకొని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకట్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు లింగం యాదవ్‌కి స్టేషన్ కి తరలించారు.

ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
శుక్రవారం
18 ఏప్రిల్ 2025


# పోడు రైతులను అటవీ అధికారులు వేధిస్తున్నారు

## మంత్రి కొండా సురేఖకు ఎమ్మెల్యే ఫిర్యాదు



**ఉద్యమ కెరటం, కాగజ్ నగర్ :** పోడు రైతులను అటవీ శాఖ అధికారులు వేధిస్తున్నారని మంత్రి కొండా సురేఖకు సిర్పూర్ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌రావు విన్నవించారు. గురువారం సచివాలయంలో మంత్రిని కలిశారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోడు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అటవీ అధికారులు పోడు రైతులను బెదిరింపులకు గురిచేసి వారి జీవన ఆధారాన్ని లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. మంత్రి వెంటనే ప్రిన్సిపల్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డోబ్రియల్ ను ఆదేశాలిస్తూ అటవీ అధికారులు పోడు రైతులను ఇబ్బంది పెట్టవద్దని ఆదేశించారు. అనంతరం తునికాకు సేకరణను కూడా అటవీ అధికారులు అడ్డుకొని గిరిజనులకు జీవనోపాధి లేకుండా చేస్తున్నారని, తునికాకు సేకరణను నిర్విఘ్నంగా కొనసాగించే ఏర్పాటు చేయాలని మంత్రి గారిని కోరారు.సమావేశంలో ముథోల్ శాసనసభ్యులు రామారావు పటేల్ పాల్గొన్నారు.



# ఎంపీ గోడం నగేష్ చిత్రపటానికి పాలాభిషేకం

**ఉద్యమ కెరటం, నేరడిగొండ ( బోథ్ ):** బోథ్ మండలంలోని పట్నాపూర్ గ్రామానికి సుమారు రూ. 2 కోట్ల 97 లక్షల 18 వేల రూపాయలతో 33/11 కేవి సబ్ స్టేషన్ మంజూరు ఉత్తర్వులు ఇచ్చినందుకు పట్నాపూర్ గ్రామస్తుల ఆధ్వర్యంలో గురువారం గ్రామస్తులు ఎంపి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా మాజీ ఎంపీపీ ఆప్క కిషన్ మాట్లాడుతూ,ఎన్నో సంవత్సరాల నుండి పడుతున్న కరెంట్ కష్టాలను దూరం చేస్తూ లో వోల్టేజ్ తో ఇబ్బంది పడుతున్న రైతుల కష్టాలకు శాశ్వత పరిష్కారం ఎంపీ చూపించారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సబ్ స్టేషన్ మంజూరు చేయించిన ఎంపీకి గ్రామస్తులు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంద్రం సుగుణ, మాజీ ఎంపీటీసీ ఆప్క శంకర్, మాజీ సర్పంచ్ అర్క రవీందర్, నారాయణ, నాథం, సంజీవ్, కిషన్, శ్రీనివాస్, లాలురామ్ మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరాలను వినియోగించుకోవాలి



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. వేసవి క్రీడా శిక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్, తన ఛాంబర్ లో వేసవి శిక్షణ క్రీడా శిక్షణ శిబిరాలకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆదిలాబాద్ జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో వచ్చే నెల మే 1 నుండి మే 31, 2025వరకు 6 నుండి 14 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన బాలబాలికలకు ,యువతకు వివిధ క్రీడలలో వేసవి క్రీడా శిక్షణ శిభిరాలను నిర్వహించుటం జరుగుతుందన్నారు. మే 1 నుండి 31 వరకు ప్రతి రోజు ఉదయం 6గంటల నుండి 8గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుండి 7గంటల వరకు ఆయా వివిధ రకాల క్రీడలలో నిర్వాహకులు శిక్షణ ఇస్తారున్నారు. ఈ సందర్భంగా క్రీడా సామాగ్రిని కలెక్టర్ శిక్షణ నిర్వాహకులకు అందించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ వెంకటేశ్వర్లు, ఇంటర్మీడియెట్ గణేష్, పార్థసారథి, డీఈఓ శ్రీనివాస్ కొచ్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ వరంగల్ పోస్టర్ల విడుదల



**ఉద్యమ కెరటం, బెల్లంపల్లి:** బెల్లంపల్లి పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం బీఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్ పోస్టర్లను మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సభకు బెల్లంపల్లి నియోజకవర్గం నుండి నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు భారీ ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్,, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నూనేటి సత్యనారాయణ, టౌన్ యూత్ ప్రెసిడెంట్ సబ్బని అరుణ్, బెల్లంపల్లి టౌన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐఎన్టీఎస్ఓ పరీక్షలో ‘చైతన్య’ విద్యార్థుల సత్తా




**ఉద్యమ కెరటం, మంచిర్యాల:** మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీనగర్ లో ఉన్న శ్రీచైతన్య టెక్నో స్కూల్ కు చెందిన 50 మంది విద్యార్థులు ఐఎన్టీఎస్ఓ పరీక్షల్లో బహుమతులు గెలుచుకున్నారు. హర్షిత్ రావు ట్యాబ్ గెలుచుకోగా, అక్షిత వాచ్ కైవసం చేసుకుంది. నాసా ప్రాజెక్ట్ లో దేశవ్యాప్తంగా మొదటి బహుమతి పొందిన విద్యార్థులను ఏజీఎం అరవింద్ రెడ్డి, ప్రిన్సిపల్ అయూబ్, తెలంగాణ రాష్ట్ర సమన్వయకర్త జయరాజ్ కోఆర్డినేటర్లు నాగరాజు జయశ్రీ, ఇన్‌చార్జి అనగమత, నాసా ఇంచార్జ్ స్వాతి, ప్రియాంక, అభినందనలు తెలిపారు.






# మైనార్టీ పాఠశాల వార్షికోత్సవం

**ఉద్యమ కెరటం,కాగజ్ నగర్ :** మండలం బలగల గ్రామంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర-2లో బుధవారం రాత్రి పాఠశాల వార్షికోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అథితులుగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, డీఐఈఓ ముస్తాఫ అలీ, మండల విద్యాధికారి ప్రభాకర్, ఫైనాన్స్ అండ్ అకౌంట్ అధికారి దేవాజీ, ఆర్ఎల్సీ పుష్పలత హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాల మేరకు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బాలుర 2 ప్రిన్సిపాల్ శగుప్తా ఫిరోస్, బాలుర వన్ ప్రిన్సిపాల్ ప్రతిభ, అకాడమిక్ కోఆర్డినేటర్ రిజ్వాన్, టీపీటీఎఫ్ నాయకులు ఆసీఫ్ పాల్గొన్నారు.

# గ్యాస్ ఏజెన్సీపై చర్యలు తీసుకోండి



**ఉద్యమ కెరటం, బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలోని అరవింద్ గ్యాస్ ఏజెన్సీ వారిపై చర్యలు తీసుకోవాలని మంచిర్యాల పౌర సరఫరాల అధికారికి గురువారం ఎంసీపీఐయూ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఫిర్యాదు చేశారు. బెల్లంపల్లిలో కొన్ని రోజుల నుండి అరవింద గ్యాస్ ఏజెన్సీ వాళ్ళు రూ.3 అదనంగా తీసుకుంటున్నారని, రూ.877 ఉన్న గ్యాస్ సిలిండర్ రూ.880 తీసుకొని చిల్లర డబ్బులు మూడు రూపాయలు ఇవ్వటం లేదని, అదేవిధంగా ఇన్స్పెక్షన్ చేయకుండా గ్యాస్ పైపు, రెగ్యులేటర్ పేరిట200 రూపాయలు అదనంగా తీసుకుంటున్నారని అమాయక ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఐదు కిలోమీటర్ల పరిధిలో గ్యాస్ను ఫ్రీగా డెలివరీ చేయవలసి ఉండగా ఫ్రీగా డెలివరీ చేయడం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి మూడు రూపాయలే కావచ్చు కానీ అది లెక్క చేస్తే నెలలో కొన్ని లక్షల రూపాయలు దోపిడీ చేస్తా ఉన్నారు సంబంధిత అధికారులు స్పందించి బెల్లంపల్లిలోని అరవింద్ గ్యాస్ ఏజెన్సీ వారి పైన చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం ఇకపై ఇలాంటి సంఘటనలు పునవృతం కాకుండా చూడాలని అధికారులను కోరుకోవడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో అఖిల భారత మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దుర్గం లక్ష్మీ పాల్గొన్నారు.

# పాత బకాయిలు పూర్తి చేసి

## బ్యాంకు గ్యారంటీలు ఇవ్వాలి

## జిల్లా అదనపు కలెక్టర్ సభావత్ మోతిలాల్

ఉద్యమ కెరటం, మంచిర్యాల: జిల్లాలో 2024 -25 యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని రైస్ మిల్లర్లు పాత బకాయిలు పూర్తి చేసి గ్యారెంటీలు ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ సభావాత్ గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి బ్రహ్మారావు,జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి బాయిల్డ్ రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం ఏర్పాటు పేర్కొన్నారు. అనంతరం సబావత్ మోతిలాల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరతో వారి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని సన్నబియ్యంను మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు బాయిల్డ్ రైస్ మిల్లర్లు గతంలో కేటాయించిన వరి ధాన్యం లక్ష్యాలకు సంబంధించి పాత బకాయి లేకుండా పూర్తి చేయాలని బ్యాంకు గ్యారంటీలు వెంటనే ఇవ్వాలని లేని పక్షంలో ఈ సీజన్లో ధాన్యం కేటాయించడం జరగదని తెలిపారు. ధాన్యము దిగుమతి ఎలాంటి కోతలు లేకుండా చేయాలని తెలిపారు రైతులు వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించే సమయంలో నీరు నిబంధనల ప్రకారం నాణ్యమైన ధా న్యాలు తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు బాయిల్డ్ రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.






# భూభారతిపై ప్రచారం చేయాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ఉద్యమ కెరటం, బోయినపల్లి :** నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టంపై రైతులకు ప్రజలకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లాలోని బోయినపల్లి మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడుతూ భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్)చట్టం 2025 పై రైతులకు అవగాహన కల్పించేందుకు జిల్లాలో ఈ నెల 17 నుంచి ఈ నెల 29 వ తేదీ వరకు ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, వేములవాడ, సిరిసిల్ల ఆర్డీవోలు రాజేశ్వర్, రాధాభాయ్, తహసిల్దార్ నారాయణ రెడ్డి,రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాన్ని అడ్డుకున్న అధికారులు

**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని డీసీపీయూ సంరక్షణ అధికారి ఎన్ స్వామి అన్నారు. ఆదిలాబాద్ జిల్లా బేల మండల కేంద్రంలో బాల్య వివాహం జరుగుతున్నట్లు 1098కి వచ్చిన సమాచారం మేరకు గురువారం చైల్డ్ వెల్ఫేర్, డీసీపీయూ, చైల్డ్ లైన్, ష్యూర్ ఎన్జీవో, పోలీసులు కలిసి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్నిర్వహించారు. ఈ సందర్భంగా సంరక్షణాధికారి ఎన్ స్వామి మాట్లాడుతూ.. బాల్య వివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం బాల్య వివాహాలు చేయడం తప్పన్నారు. బాల్య వివాహం నిషేధ చట్టం ద్వారా రెండు లక్షల జరిమానా, సంవత్సరపాటు జైలుశిక్ష విధించడం జరుగుతుందని వివరించారు. అమ్మాయికి 18 సంవత్సరాలు నిండిన తర్వాత, అబ్బాయికి 21 సంవత్సరం నిండిన తర్వాతనే పెళ్లిళ్లు చేయాలన్నారు. అమ్మాయికి 16 సంవత్సరాలు, అబ్బాయికి 18 సంవత్సరాలు ఉన్నాయని ఇద్దరు మైనర్లేనని తెలిపారు. ఇలా పెళ్లి చేయడంతో వారి ఉజ్వల భవిష్యత్తు నాశనమవుతుందన్నారు. అమ్మాయి, అబ్బాయి తల్లితండ్రుల నుంచి బాల్య వివాహం చేయమని ఒప్పంద పత్రాన్ని రాసి ఇచ్చారు. చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ పద్మజారాణి, కేస్ వర్క శ్రీకాంత్,షూర్ ఎన్జీవో కోఆర్డినేటర్ కె.వినోద్, ఏఎస్ఐ లింగన్న లు ఉన్నారు. కాగా, బాలిక గర్భవతి అని తెలిసింది.



ఉద్యమ కెరటం
www.udyamakeratam.com
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
శుక్రవారం
18 ఏప్రిల్ 2025






# హైదరాబాద్‌కు షాక్

## ముంబై ఇండియన్స్ ఘన విజయం

ఉత్కంఠ భరిత మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ హైదరాబాద్‌పై ఘన విజయం సాధించింది. 6 వికెట్లు కోల్పోయి 163 పరుగుల లక్ష్యాన్ని చేరుకుంది. ఐపీఎల్ తాజా సీజన్‌లో ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ మరోసారి ఓటమి చవి చూసింది. 163 పరుగుల లక్ష్యాన్ని ముంబై ఇండియన్స్ 6 వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. హైదరాబాద్‌కు ఇది ఐదో పరాజయం కాగా ముంబైకి ఇది మూడో విజయం. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్.. ముంబై బౌలర్ల ధాటికి కాస్త తడబడింది. కేవలం 162 పరుగులకే పరిమితమైంది. అభిషేక్ శర్మ (40), హెన్రిచ్ క్లాసెన్ (37) మాత్రమే ఫరవా లేద నిపించారు. మందకొడి ఆటతో ట్రావిస్ హెడ్ (28), సింగిల్ డిజిట్ స్కోరుతో ఇషాన్ కిషన్ (2) నిరాశపరిచారు. చివరి ఓవర్‌లో అనికేత్ వర్మ్ రెండు సిక్సులు బాదడంతో స్కోరు ఓ మోస్తరు స్థాయికి చేరుకుంది. ముంబై బౌలర్లు విల్ జాక్స్ రెండు వికెట్లు, హార్దిక్ పాండ్యా, జస్‌ప్రీత్ బుమ్రా, ట్రెంట్ బౌల్ట్ చెరో వికెట్ తీశారు. చివరకు హైదరాబాద్ 20 ఓవర్లలో ఐదు వికెట్లో కోల్పోయి 162 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ముంబై జట్టులో ర్యాన్ రికెల్టన్ (31), విల్ జాక్స్ (36), రోహిత్ శర్మ (26), సూర్యకమార్ (26), హార్దిక్ పాండ్యా (21) జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. స్వల్ప లక్ష్యాన్ని సునాయసంగా ఛేదించారు. బౌలింగ్‌లో వెనక పడ్డ హైదరాబాద్ చివరకు ఓటమి చవి చూడాల్సి వచ్చింది. ప్యాట్ కమిన్స్ మూడు వికెట్లు, ఎషాన్ మలింగ రెండు వికెట్లు తీశారు.

# జట్టులో కీలకమైన బాధ్యతలు అందుకున్నా

ఐపీఎల్ 2025లో భాగంగా మరో కీలక పోరుకు రంగం సిద్ధమైంది. ఆర్సీబీ వర్సెస్ పంజాబ్ కింగ్స్ తలప డేందుకు రెడీగా ఉన్నాయి. ఈ నేప థ్యంలో పంజాబ్ కింగ్స్ కీలక పేసర్ అర్షదీప్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. పంజాబ్ జట్టుతో తన ప్రయాణం ఎలా సాగుతోంది, కెరీర్ ప్రారంభంలోనే జట్టు తనకు ఎలాం టి బాధ్యతలు అప్పగించింది, సోషల్ మీడియాలో తనపై వచ్చే ట్రోల్స్ కు తాను ఎలా ఫీల్ అవుతాడో అన్నీ చెప్పుకొచ్చాడు. 'కాండిడ్ విత్ కింగ్స్' అనే కార్యక్రమంలో వీటి గురించి మాట్లాడాడు. కెరీర్ ప్రారంభ దశ నుంచే జట్టులో కీలకమైన బాధ్యతలు అందుకున్నట్లు తెలిపాడు. "పంజాబ్ కింగ్స్‌కు వచ్చిన తొలి సంవత్సరం మినహా.. ఆ తర్వాత అంత నాకు నేను ఓ సీనియర్ లా భావిస్తూ కెరీర్ లో ముందుకు సాగాను.



# సపోర్ట్ స్టాఫ్‌పై బీసీసీఐ వేటు

టీమ్ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ బృందంలో ముగ్గురిపై బీసీసీఐ వేటు వేసింది. అసిస్టెంట్ బ్యాటింగ్ కోచ్ అభిషేక్ నాయర్, ఫీల్డింగ్ కోచ్ దిలీప్, స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్ సోహమ్ దేశాయ్‌ని తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇటీవలె ఆస్ట్రేలియాలో బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భారత జట్టు పేలవ ప్రదర్శన, డ్రెస్సింగ్ రూమ్ లీక్‌ల నేపథ్యంలో ముగ్గురి వేటు పడినట్లు తెలుస్తోంది. ఇక ఇటీవల ముగిసిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో టీమ్ఇండియా పేలవ ప్రదర్శనతో దారుణంగా విఫలమై 1-3 తేడాతో సిరీస్‌ను కోల్పోయిం ది. ఫలితంగా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరే అవకాశాలు గల్లంతయ్యాయి. ఈ సిరీస్?లో రోహిత్, కోహ్లీ పేలవ ప్రదర్శనతో తీవ్రంగా నిరాశపరిచారు. కోహ్లీ పెర్త్ టెస్టులో సెంచరీ మినహా రాణించలేదు. ఆఫ్‌స్టంప్ ఆవల బంతిని వేటాడే తన బలహీనతను కొనసాగిస్తూ వికెట్లు సమర్పించుకున్నాడు. ఇలా ఈ సిరీస్‌లో ఎనిమిది సార్లు అతడు పెవిలియన్ బాట పట్టాడు. ఇక ఈ సిరీస్‌లో రోహిత్ ప్రదర్శన గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. అతడు ఆడిన మూడు టెస్టుల్లో చేసిన మొత్తం పరుగులు 31 మాత్రమే చేశాడు. ఈ క్రమంలోనే ఆటతీరుపై సమీక్ష చేపట్టిన బీసీసీఐ తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. రాహుల్ ద్రవిడ్ అనంతరం భారత క్రికెట్ ప్రధాన కోచ్‌గా గంభీర్ బాధ్యతలు చేపట్టాడు. ఆ తర్వాత తనకు సహాయం అందించేందుకు ఇద్దరు అసిస్టెంట్ కోచ్‌లు, బౌలింగ్ కోచ్‌ను తీసుకున్నాడు. అభిషేక్ నాయర్‌తో పాటు నెదర్లాండ్ ఆటగాడు రైన్ టెన్ డస్కతేను అసిస్టెంట్ కోచ్‌లుగా పెట్టుకున్నాడు. దక్షిణాఫ్రికా బౌలర్ మోర్నీ మోర్కెల్‌ను బౌలింగ్ కోచ్‌గా ఎంపికచేసుకున్నాడు. అయితే, ఫీల్డింగ్ కోచ్‌గా అంతకుముందున్న దిలీప్‌ను కొనసాగించాడు. నాయర్?, దస్కతే ఇద్దరూ గంభీర్‌తో కలిసి ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుతో కలిసి పనిచేశారు. అయితే, తాజా నిర్ణయంపై గౌతమ్ గంభీర్ నిర్ణయం ఎలా ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. గంభీర్ కచ్చితంగా సపోర్ట్ స్టాఫ్ కావాలంటే బీసీసీఐ ఏం చేస్తుందో వేచి చూడాలని క్రికెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# సూర్య, శ్రేయస్, పృథ్వీషా తప్పనిసరిగా ఆడాల్సిందే

ముంబై క్రికెట్ అసోసియేషన్ సూర్యకుమార్ యాదవ్, శ్రేయస్ అయ్యర్ సహా ముంబై ఆటగాళ్లందరికీ కొత్తగా ఆదేశాలను జారీ చేసింది. ఇక నుంచి ముంబై తరపున క్రికెట్ ఆడే ఆటగాళ్లందరూ ముంబై టీ20 లీగ్‌లో పాల్గొనడం తప్పనిసరి అని ఎంసీఏ తెలిపింది. ఐపీఎల్ ఆవిర్భావం తర్వాత ఎన్నో టీ20 లీగ్ లు పుట్టుకొచ్చిన సంగతి తెలిసిందే. ముంబై టీ20 లీగ్ కూడా అలాంటిదే. ముంబై క్రికెట్ అసోసియేషన్ కూడా గత రెండు సీజన్లుగా టీ20 ముంబై లీగ్ ను నిర్వహిస్తోంది. ఈక్రమంలోనే మే 26 నుంచి జూన్ 5 వరకు మూడో ఎడిషన్ నిర్వహించేందుకు ఎంసీఏ షెడ్యూల్ ను ఖరారు చేసింది. టీ20 ముంబై లీగ్ కు సంబంధించి ఈ సీజన్ ను ప్రత్యేకంగా నిలిపిందుకు గానూ.. దేశవాళీ క్రికెట్ లో ముంబైకి ఆడుతున్న టీమిండియా స్టార్లందరినీ రంగంలోకి దింపాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే అజింక్య రహానే, సూర్య కుమార్, శ్రేయాస్ అయ్యర్, శివం దూబే, పృథ్వీ షా వంటి ఆటగాళ్లు ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక కాకపోతే, వారు ఈ లీగ్ లో ఆడాల్సి ఉంటుందని ముంబై క్రికెట్ అసోసియేషన్ కొత్త ఆర్డర్ జారీ చేసింది. వీలైతే రోహిత్ శర్మను కూడా రంగంలోకి దింపి ఈ టీ20 ముంబై లీగ్ కు మరింత ప్రాచుర్యం కల్పించాలని యోచనలో ముంబై క్రికెట్ అసోసియేషన్ ఉన్నట్లు తెలుస్తోంది. ముంబై క్రికెట్ అసోసియేషన్ అందరు ఆటగాళ్లు టీ-20 ముంబై లీగ్‌లో ఆడటం తప్పనిసరి చేసింది. భారత జాతీయ జట్టులో భాగమైన సూర్యకుమార్ యాదవ్, శ్రేయాస్ అయ్యర్, శార్దూల్ ఠాకూర్, శివం దూబే సహా అందరు ఆటగాళ్లను కూడా ఈ లీగ్‌లో ఆడాలని ఆదేశించారు. దీనికి సంబంధించి ఎంసీఏ ఒక ప్రకటన విడుదల చేస్తూ, "ముంబైలోని అందరు భారత ఆటగాళ్లు టీ-20 ముంబై లీగ్‌లో ఆడవలసి ఉంటుందని సమాచారం అందింది. ఈ లీగ్ ఐపీఎల్ తర్వాత వెంటనే ప్రారంభం కానుంది. భారత జట్టు తరపున ఆడుతున్న లేదా గాయపడిన ఆటగాళ్లకు మాత్రమే మినహాయింపు ఇవ్వబడుతుంది" అని పేర్కొంది. టీ20 ముంబై లీగ్‌లో ఆడే ప్రతి భారతీయ ఆటగాడికి రూ.15 లక్షలు ఇస్తామని.. ఇది వేలంలో వచ్చిన డబ్బు నుంచి వేరుగా ఉంటుందని ఎంసీఏ తెలిపింది. "టోర్నమెంట్‌లో పాల్గొన్నందుకు భారత ఆటగాళ్లకు అసోసియేషన్ విడిగా రూ. 15 లక్షలు ఇస్తుంది. ఇది కాకుండా, వారు వేలం నుండి విడిగా సంపాదిస్తారు. మేము బేస్ ధర, ఇతర వివరాలపై పని చేస్తున్నాము" అని ఎంసీఏ తెలిపింది. రాబోయే లీగ్‌లో పాల్గొనడానికి దాదాపు 2800 మంది స్థానిక ఆటగాళు నమోదు చేసుకున్నారు. టీ-20 ముంబై లీగ్ వేలం మే నెలలో జరగనుంది. మే 26 నుండి టోర్నమెంట్‌ను ప్రారంభించాలని అసోసియేషన్ పరిశీలిస్తోంది.

# స్టార్క్ వల్లే గెలిచాం

- ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్



మిచెల్ స్టార్క్ అద్భుత బౌలింగ్‌తోనే ఓడిపోయే మ్యాచ్‌లో విజయం సాధించామని ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ అన్నాడు. అద్భుతమైన యార్కర్లతో మిచెల్ స్టార్క్ తమకు విజయాన్ని అందించాడని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో బుధవారం సూపర్ ఓవర్‌కు దారి తీసిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించింది. ఈ మ్యాచ్ అనంతరం తమ విజయంపై స్పందించిన అక్షర్ పటేల్.. ఓటమి తప్పదనుకున్న మ్యాచ్‌లో గెలవడం సంతోషంగా ఉందని చెప్పాడు.'అంతా బాగుంది. ముగింపు అదిరింది. మాకు దక్కిన ఆరంభం.. పవర్ ప్లేలో మేం ధారళంగా పరుగులివ్వడంతో.. మేం కాస్త దూకుడుగా బ్యాటింగ్ చేయాల్సిందని నేను భావించా. కానీ టైమ్ ఔట్‌లో కేఎల్ రాహుల్, పోరెల్.. పిచ్ బ్యాటింగ్‌కు కఠినంగా ఉందని చెప్పారు. అతనే మమ్మల్ని గేమ్‌లోకి తీసుకొచ్చాడు. అతను 20వ ఓవర్‌తో పాటు సూపర్ ఓవర్ బౌలింగ్ చేశాడు. 12 బంతులకు 12 యార్కర్లు వేసాడు. అందుకే అతను ఆస్ట్రేలియా లెజెండ్ అయ్యాడు. గత మ్యాచ్ ఓడిపోవడం మాకు కలిసొచ్చింది.'అని అక్షర్ పటేల్ చెప్పుకొచ్చాడు. 18వ ఓవర్‌లో క్రీజులో సెట్ అయిన నితీష్ రాణాను ఔట్ చేసి మిచెల్ స్టార్క్ మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఈ ఓవర్‌లో 8 పరుగులు మాత్రమే ఇచ్చిన అతను ఆఖరి ఓవర్‌లో 9 పరుగులు ఇవ్వకుండా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. కచ్చితమైన యార్కర్లతో మ్యాచ్‌ను టైగా మార్చాడు. సూపర్ ఓవర్‌లోనూ యార్కర్లతో రాజస్థాన్ బ్యాటర్లను ఒత్తిడికి గురి చేసి ఆశించిన ఫలితాన్ని రాబట్టాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 188 పరుగులు చేసింది. అభిషేక్ పోరెల్(37 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 49), కేఎల్ రాహుల్(32 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 34 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్(2/32) రెండు వికెట్లు తీయగా.. మహీష్ తీక్షణ(1/40), వానిందు హసరంగా(1/38) చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 188 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్(37 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 51), నితీష్ రాణా(28 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 51) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఢిల్లీ బౌలర్లలో అక్షర్ పటేల్(1/23), కుల్దీప్ యాదవ్(1/33), మిచెల్ స్టార్క్(1/36) తలో వికెట్ తీసారు.

ఉద్యమ కెరటం
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
www.udyamakeratam.com






# ఓటీటీలోకి వచ్చేసిన శివంగి






యంగ్ హీరోయిన్ ఆనంది, వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'శివంగి'. క్రైమ్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కిన ఈ చిత్రం మార్చి 7న ప్రేక్షకుల ముందుకు వచ్చి.. బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ సొంతం చేసుకుంది. ఈ థ్రిల్లర్ మూవీలో ఆనంది, వరలక్ష్మి శరత్‌కుమార్ పవర్ ఫుల్ పెర్ఫార్మెన్స్ లు అందించారు. బిగినింగ్ నుంచి ఎండింగ్ వరకు ప్రేక్షకుల్ని కట్టిపడేసే స్క్రీన్ ప్లే తో ఈ చిత్రం ప్రేక్షకులను కట్టిపడేసింది. ఇందులో భాగంగా తాజాగా ఎలాంటి ప్రకటన లేకుండా ఈ మూవీ అనూహ్యంగా అప్పుడే ఓటీటీలోకి వచ్చింది. 'శివంగి' మూవీ గురువారం నుంచి ప్రముఖ తెలుగు ఓటీటీ 'ఆహా' లో స్ట్రీమింగ్ అవుతుంది. తెలుగుతో పాటు తమిళ్ లో అందుబాటులోకి వచ్చింది. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా ఆహా ఓటీటీ- సంస్థ వెల్లడించింది.. అలాగే 'ఒకరోజు. జీవితాంతం పోరాటం. సత్యభామ కథ మిమ్మల్ని ప్రతిదానికి ప్రశ్నించేలా చేస్తుంది. అది హత్యా లేక ఆత్మహత్యా?' అంటూ క్యాప్షన్ ఇచ్చారు.




# కూలీకి తెలుగులో డిమాండ్

సూపర్ స్టార్ రజనీకాంత్ నుండి సినిమా వస్తుందంటే చాలు ఇండియా వైడ్‌గా ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చేస్తుంటారు. చాలా కాలం తర్వాత 'జైలర్' సినిమాతో సత్తా చాటి.. రజనీ మార్కెట్‌ని ఇండస్ట్రీక్రి తిరిగి పరిచయం చేశాడు. చివరగా 'వేట్టయాన్' చిత్రంతో ఆడియెన్స్ ముందుకు రాగా ఇప్పుడు 'కూలీ' చిత్రంతో రాబోతున్నారు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ షూటింగ్ పూర్తి కావచ్చింది. ఇప్పటికే రజనీకాంత్ కూడా తన షూటింగ్ పార్ట్ ను ముగించేశారు. మిగతా షూటింగ్ పార్ట్ ను లోకేష్ కనగరాజ్ త్వరగా పూర్తి చేసే పనిలో నిమగ్నం అయ్యారు. ఈ మూవీలో నాగార్జున ఓ కీలకమైన పాత్రలో కనిపించబోతున్నాడు. అయితే తాజాగా ఓ వార్త వైరల్ అవుతుంది. ఈ మూవీ ఆగస్టు 14న విడుదల కానున్నట్లు చిత్రం బృదం వారు ఇప్పటికే అధికారికంగా ప్రకటించగా.'కూలి' పై తెలుగు ప్రేక్షకులో కూడా భారీ అంచనాలు పెట్టుకున్నారు. దానితో సినిమా తెలుగు హక్కుల కోసం అత్యంత భారీ ధరను డిమాండ్ చేస్తున్నట్లు టాక్. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమా తెలుగు వర్షన్ హక్కుల కోసం ఏకంగా రూ.40 కోట్ల వరకు మేకర్స్ డిమాండ్ చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇందులో నిజం ఎంతుందో తెలియదు. దాదాపు ఈ మూవీ తెలుగు రాష్ట్రాల్లో రూ.80 కోట్లకు మించిన గ్రాస్ కలెక్షన్లను వసూలు చేయాలి. అలా అయితేనే టాలీవుడ్ బాక్స్ ఆఫీస్ దగ్గర హిట్ స్టేటస్‌ను అందుకునే అవకాశం ఉంటుంది.

# ది గోట్ లైఫ్‌కు 9 అవార్డులు

## కేరళ సినిమా అవార్డుల ప్రదానం

తిరువనంతపురం వేదికగా 54వ కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డుల వేడుక ఎంతో అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకకు మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన నటీనటులు, ప్రముఖులు అంతా హాజరు కాగా, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు అవార్డులు అందించారు. ఇందులో భాగంగా 'ఆడుజీవితం' చిత్రానికి గాను స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నాడు..అంతే కాదు ఈ చిత్రం మరో తొమ్మిది విభాగాల్లో అవార్డులు సొంతం చేసుకొని సత్తా చాటింది. మలయాళ సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ఈ 'ఆడు జీవితం' (ది గోట్ లైఫ్) మూవీలో సౌదీలో కూలీలు పడే కష్టాలను చూపిస్తూ.. దర్శకుడు బ్లెస్సీ ఎంతో అద్భుతంగా తెరకెక్కించాడు. గత ఏడాది మార్చి 28న థియేటర్లలో విడుదలైన ఈ మూవీ ఆడియెన్స్‌ను ఎంతగానో ఆకట్టుకుంది. ఎన్నో ఏళ్ళు కష్టపడి తీసిన ఈ చిత్రం అంచనాలకు తగ్గట్లుగా భారీ విజయం అందుకుంది. ఓవరాల్‌గా రూ.150 కోట్లకు పైగానే వసూళ్లు సాధించి మలయాళంలో అత్యధిక కలెక్షన్లు సాధించింది. ఈ చిత్రంలో అమలా పాల్ హీరోయిన్‌గా నటించింది. మైత్రీ మూవీ మేకర్స్ తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేసింది.'ఆడు జీవితం' చిత్రం ఇలా తొమ్మిది విభాగాల్లో అవార్డులు సొంతం చేసుకోవడం హీరోకి ఎంతో గర్వకారణం అని అభినందించారు.



# 'అరుంధతి..అఖండల కలయికలా'..

## ఓదెలకు సీక్వెల్‌గా..ఓదెల-2 మూవీ

మంచి ఆదరణ దక్కించుకున్న సినిమా 'ఓదెల రైల్వేస్టేషన్'. -క్రైమ్ థ్రిల్లర్‌గా ముస్తాబైన ఈ చిత్రానికి కొనసాగింపుగా ఇప్పుడు సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్ నేపథ్యంతో 'ఓదెల 2'ను తీసుకొచ్చారు దర్శక, రచయిత సంపత్ నంది. తమన్నా కీలక పాత్ర పోషించిన ఈ చిత్రం విడుదలయ్యింది. ఇది ఓదెల గ్రామంలో జరిగే కథ. ఆ ఊరిలో కొత్తగా పెళ్ళైన అమ్మాయిల్ని అత్యాచారం చేసి చంపుతున్న తిరుపతి ని అతని భార్య రాధ (హెబ్బా పటేల్) నరికి చంపి జైలుకు వెళ్తుంది. తిరుపతి పీడ విరగడైందని ప్రజలు ఆనందపడేలోపు అతని ఆత్మ.. ప్రేతాత్మగా మారి ఊరి ప్రజలపై పగ తీర్చుకోవడం మొదలు పెడుతుంది. ఊరిలో రెండు పెళ్లిళ్లు జరగ్గా.. తిరుపతి ప్రేతాత్మ వేరొకరి శరీరంలోకి ప్రవేశించి, ఆ నవ వధువుల్ని అత్యాచారం చేసి చంపేస్తుంది. దీంతో తిరుపతి భయంకర దుష్టశక్తిగా మారాడన్న విషయం ఓదెల వాసులకు తెలుస్తుంది. మరి ఆ తర్వాత ఏమైంది? తిరుపతి ప్రేతాత్మ ఓదెలలో ఇంకెన్ని ప్రాణాలు బలి తీసుకుంది? ఓదెలను కాపాడటానికి వచ్చిన నాగ సాధువు భైరవి (తమన్నా)కి.. తిరుపతి ప్రేతాత్మకు మధ్య ఎలాంటి పోరు నడిచింది?అన్నది చిత్ర కథ. ఓదెల తొలి భాగం కథ ఎక్కడైతే ముగిసిందో.. అక్కడి నుంచే ఈ సీక్వెల్ కథ మొదలవుతుంది. అయితే అది పూర్తిగా క్రైమ్ థ్రిల్లర్ సినిమాగా సాగితే.. ఇది మాత్రం ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న సూపర్ నేచురల్ హారర్ థ్రిల్లర్‌గా ముస్తాబైంది. కథలో 'అరుంధతి' ఛాయలు.. కథానాయిక క్యారెక్టరైజేషన్ విషయంలో 'అఖండ' చిత్రం గుర్తు రాక మానవు. దర్శకుడు సంపత్ కథను రాసిన తీరు.. తెరపైకి తీసుకొచ్చిన విధానం చూస్తే ఈ రెండు హిట్ సినిమాల్ని మిక్సీలో వేసి బయటకు తీశాడేమో అన్న ఫీలింగే కలుగుతుంది. ఓదెల'లో తిరుపతి తలను పట్టుకుని రాధ పోలీస్‌స్టేషన్‌కు రావడంతో కథ మొదలవుతుంది. అక్కడి నుంచి ప్రేక్షకుల్ని కథలో వెనక్కి తీసుకెళ్లాడు దర్శకుడు. రాధ జైలుకు వెళ్లాక తిరుపతి శవానికి ఊరి ప్రజలు సమాధి శిక్ష విధించడం.. కట్ చేస్తే ఆ వెంటనే అతను ప్రేతాత్మగా పురుడు పోసుకోవడం.. సమాధి నుంచి బయటకొచ్చి నవవధువును అత్యాచారం చేసి హత్య చేయడం.. ఎలిమెంట్స్ అన్నీ థ్రిల్లింగ్‌గానే ఉంటాయి. కానీ, ఆ తర్వాత నుంచే కథంతా రొటీన్‌గా మారిపోతుంది. తిరుపతి ఆత్మ పదే పదే ఒకే రీతిలో సమాధిలో నుంచి బయటకొచ్చే తీరు.. నవవధువుల్ని బలి తీసుకునే విధానం అంతా రిపీట్ మోడ్‌లో చూస్తున్నట్లే ఉంటుంది. విరామానికి ముందు భైరవి పాత్రను కథలోకి తీసుకొచ్చారు దర్శకుడు. దీనికోసం ఆవుల్ని కాపాడే యాక్షన్ సీక్వెన్స్‌తో ఆమెకు ఓ ఎలివేషన్‌ను

ఏర్పాటు- చేశారు. ద్వితీయార్థం పూర్తిగా భైరవి ÷ఎ తిరుపతి ప్రేతాత్మ నేపథ్యంలో సాగుతుంది. కానీ, వీళ్లిద్దరి మధ్య జరిగే పోరులో బలమైన సంఘర్షణ కనిపించదు. 'అరుంధతి'లో పశుపతి భీకర ప్రేతాత్మగా మారడానికి బలమైన బ్యాక్‌స్టోరీ ఉంటుంది. కానీ, దీంట్లో తిరుపతి అంతటి స్థాయి భీకర ప్రేతాత్మగా మారడాన్ని మెచ్చే విధంగా చూపించలేకపోయారు. అలాగే భైరవిగా తమన్నా పాత్రకు ఇచ్చిన ఎలివేషన్‌కు.. ఆ తర్వాత తిరుపతి ప్రేతాత్మతో జరిగే పోరులో ఆమె తలపడే విధానానికి అసలే మాత్రం పొంతన ఉండదు. ఓ మామూలు ప్రేతాత్మ ముందు శివశక్తి అయిన ఆమె పదే పదే నిలువలేకపోవడమన్నది సగటు- ప్రేక్షకుడికి రుచించదు. పతాక సన్నివేశాల్లో భైరవి, తిరుపతి ప్రేతాత్మ మధ్య జరిగే ఓ భీకర పోరు, మాస్ మూమెంట్స్ ప్రేక్షకుల్ని కాస్త మెప్పిస్తాయి. అయితే కథనంలో బలం లేదన్న తీరు సగటు ప్రేక్షకుడు చర్చించుకోవడం గమనార్హం.






# ఆర్ఆర్ఆర్‌లో ఎన్టీఆర్ అసమాన నటన

## జపాన్‌లో డాక్యుమెంటరీ విడుదలపై రాజమౌళి ప్రశంసలు

స్టార్ హీరో ఎన్టీఆర్‌పై దర్శక ధీరుడు రాజ మౌళి ప్రశంసలు కురిపించారు. 'ఆర్ఆర్ఆ ర్: బిహైండ్ అండ్ బియాండ్' డాక్యుమెంటరీ జపాన్‌లో విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా జపాన్ వెళ్లిన రాజమౌళి అక్కడి మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ నటనపై ప్రశంసలు కురిపించారు. 'ఆర్ఆర్ఆర్' సినిమాలోని 'కొమురం భీముడో' పాట గురించి ప్రస్తావించారు. కొమురం భీముడోలాంటి కష్టమైన పాటను చిత్రీకరించడం నాకు చాలా సులభమైందంటే దానికి కారణం ఎన్టీఆర్ అనిప్రశంసించాడు. అతడు గొప్ప నటుడని అందరికీ తెలుసు. కానీ, ప్రత్యేకించి ఆ పాటలో తారక్ నటన మరో స్థాయిలో ఉంటుంది. అతడి శరీరంలోని అణువణువుతోనూ హావభావాలు పలికించాడు. నేను ఆ పాట చిత్రీకరణలో అతడి ముఖంపై కెమెరా పెట్టి పాట ప్లే చేశాను అంతే. అది ఎంతో గొప్పగా వచ్చింది. ఈ పాట వెనక కొరియోగ్రాఫర్ ప్రతిభ కూడా ఉంది. తారక్‌ను ఎలా కట్టాలి, ఎలా వేలాడదీయాలో బాగా ఆలోచించి కొరియోగ్రఫీ చేశారని రాజమౌళి గుర్తు చేశారు. ఈ సినిమా తెర వెనక సంగతులతో రూపొందించిన 'ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్' డాక్యుమెంటరీ నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలై మంచి ఆదరణను సొంతం చేసుకుంది. ఇప్పుడు జపాన్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ప్రస్తుతం ఎన్టీఆర్ బాలీవుడ్‌లోనూ తన సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో వార్2లో నటిస్తున్నారు.

